www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183


తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 59 | శనివారం | 21, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥





# తెలంగాణ అసెంబ్లీ రణరంగం

- ఒకరిపై ఒకరు వాటర్ బాటిల్స్, పేపర్లు విసురుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆగ్రహం
- స్పీకర్ పోడియం మెట్లపైకి హరీష్‌రావు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు

హైదరాబాద్,డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ఆరో రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. వాయిదా తీర్మానంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు పట్టుపట్టారు. ఈ ఫార్ములా కార్ రేసింగ్‌పై చర్చ కోసం బీఆర్ఎస్ నేతలు వాయిదా తీర్మానం ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టారంటూ నల్ల బ్యాడ్జీలతో మండలికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వచ్చారు. సభలో ఫార్ములా- ఈ అంశంపైన వెంటనే సభలో చర్చకు బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డ్‌లతో అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. 420కాంగ్రెస్ ఇచ్చిన బూటకపు హామీలను ప్రశ్నించినందుకే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. ఫార్ములా- ఈ పైన కేసు అక్రమం అంటూ ప్లకార్డుల ప్రదర్శన, మిగతా 2లో..

## పేదల భూ హక్కులను కాపాడేందుకే
# భూ భారతి-2024

- ధరణి పోర్టల్ కేసీఆర్ సొంతంగా కనిపెట్టింది కాదు
- ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న వారిలో ఎవరూ ఈ దేశానికి చెందిన వ్యక్తులు కాదు
- అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తెలంగాణ రైతుల భూముల వివరాలు పెట్టారు
- కేసీఆర్, కేటీఆర్ ఇతర దేశాల వ్యక్తులకు ఈ సమాచారం అప్పగించారు
- అర్ధరాత్రి రిజిస్ట్రేషన్ లు చేసే వ్యవస్థ ఏ రాష్ట్రంలోనైనా ఉందా?
- ధరణి అద్భుతమైతే సభలో ఉండి మమ్మల్ని నిలదీయాలి కదా?
- ఈ కార్ రేస్ సంస్థకు చెందిన వ్యక్తి అపాయింట్ మెంట్ అడిగితే నేనే ఇచ్చా
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ భూభారతి

భూమిపై హక్కుల రికార్డు చట్టం-2024

హైదరాబాద్,డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య): అర్హులైన ప్రతి భూ యజమానులు హక్కులు కాపాడేందుకు చట్టాన్ని సభలో ప్రవేశపెట్టాం. చర్చ జరగడం ద్వారా తెలంగాణ రైతులకు ఉపయోగపడే చట్టాన్ని తీసుకురావాలని భావించాం. ప్రతిపక్ష పార్టీ అహంభావం, అహంకారంతో చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించింది. సహనం కోల్పోయేలా రెచ్చగొట్టి చర్చను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసినా మీరు ఆ అవకాశం వారికి ఇవ్వలేదు. ఓపిక నశించి వాళ్లే వెళ్లిపోయినా చర్చకు అవకాశం కల్పించిన మీకు అభినందనలు. రావి నారాయణ రెడ్డి, అరుట్ల కమలాదేవి, అరుట్ల రాంచంద్రా రెడ్డి, మిగతా 2లో..



## పార్లమెంట్ నిరవధిక వాయిదా

- గందరగోళం మధ్యే ఉభయసభలు వాయిదా

న్యూఢిల్లీ,డిసెంబర్20(వార్త వేదిక సూర్య): పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడింది. ఉభయసభలు వాయిదా పడ్డాయి. విపక్ష సభ్యుల ఆందోళనతో స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. సభను వాయిదా వేసే సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా ఉన్నారు.

జమిలి ఎన్నికల ముసాయిదాను జేపీసీకి పంపాలన్న తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను స్పీకర్ ఓం బిర్లా కోరారు. ఆ బిల్లును ప్రవేశ పెట్టిన తర్వాత జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లును పంపిన తర్వాత సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ మిగతా 2లో..

## చట్టాలు మహిళల సంక్షేమం కోసమే..

- భర్తలను బెదిరించడానికి కాదు
- కుటుంబానికి బలమైన పునాదిగా వివాహ వ్యవస్థ
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య): వివాహ వ్యవస్థను హిందువులు పవిత్రమైనదిగా, కుటుంబానికి బలమైన పునాదిగా భావిస్తారని సుప్రీంకోర్టు పేర్కొంది. అది వ్యాపార సాధనం కాదని తెలిపింది. మహిళల సంక్షేమం కోసమే ప్రభుత్వాలు కఠినమైన చట్ట నిబంధనలను రూపొందించాయని వ్యాఖ్యానించింది. అంతే కానీ భర్తలను వేధించి, బెదిరించి, శిక్షించి, ఆస్తిని దండుకోవడానికి కాదని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం గురువారం స్పష్టం చేసింది. భార్యను క్రూరంగా హింసించారని, వేధింపులకు గురిచేశారని, అత్యాచారం చేశారనే ఆరోపణలన్నింటినీ ప్యాకేజీగా కూర్చి నేర శిక్షాస్మృతిలోని సెక్షన్ల ప్రకారం భర్త, అతడి కుటుంబ సభ్యులపై కేసులు పెడుతున్నారని ధర్మానం పేర్కొంది. మిగతా 2లో..




## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

- వారం రోజుల వరకూ అరెస్ట్ చేయవద్దని ఆదేశం
- ఏసీబీ విచారణకు సహకరించాలని కేటీఆర్‌కు ఆదేశాలు
- ఫార్ములా ఈ-కార్ రేసు

హైదరాబాద్,డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. వారం రోజుల వరకూ వరకు కేటీఆర్‌ను మిగతా 2లో..



## వచ్చే ఐదేళ్లలో ఈవీ రంగం వేగంగా అభివృద్ధి

- 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి..
- ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగుతుంది
- భారత్‌లో ప్రారంభ దశలోనే ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు
- కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20(వార్త వేదిక సూర్య): భారత్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) రంగం వచ్చే ఐదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి మిగతా 2లో..

## ఈ కార్ రేస్‌పై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధం

- బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం
- బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్



హైదరాబాద్, డిసెంబర్ 20(వార్త వేదిక సూర్య): తెలంగాణలో ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో సంచలనం రేకెత్తిస్తోంది. గత 2 రోజులుగా ఈ వ్యవహారం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా, తెలంగాణ అసెంబ్లీలో ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ వ్యవహారంలో చర్చించేందుకు రావాలన్న కేటీఆర్ సవాల్‌పై స్పందించారు. ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని కేటీఆర్ ఇంతకాలం ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. 'ఈ కార్ రేస్ ప్రతినిధులు వచ్చి నన్ను కలిశారు. రూ.600 కోట్లు పెండింగ్ నిధులు రావాల్సి ఉంది. ఇవ్వమని అడిగారు. మీరు ఊ.. అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఎఫ్‌ఈవో ప్రతినిధులు వచ్చి కలిసిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.' అని రేవంత్ వెల్లడించారు. 'హెచ్‌ఎండీఏ ఖాతాలోని రూ.కోట్ల నిధులు లండన్‌లోని కంపెనీకి నేరుగా ఎలా వెళ్తాయి.?. నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ.600 కోట్లు. మిగతా డబ్బు కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఓఆర్ఆర్ అమ్మినా.. హెచ్‌ఎండీఏ నిధులు కాజేసినా.. అడగవద్దన్నట్లు మాట్లాడుతున్నారు. మిగతా 2లో..





## క్లాసిఫైడ్స్





వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రికలో ప్రకటనల కొరకు ఈ నంబర్‌లో


99853 89183

సంప్రదించండి..




మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లిరీజినల్ మేనేజర్ శ్రీమతి పి.సమతా

## ఏపీజీవీబీ పేరు తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు

- తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఖాతాదారులకు మెరుగైన సేవలు
- శ్రీమతి పి.సమతా, రీజినల్ మేనేజర్, సంగారెడ్డి రీజియన్

సంగారెడ్డి, డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య): కేంద్ర ఆర్థిక సేవల విభాగం ఆదేశానుసారం ఉమ్మడి అంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో బ్యాంకింగ్ సేవలు అందించిన ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారి రాష్ట్ర వ్యాప్తంగా ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందిస్తుందని లిఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీ బ్యాంక్) సంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీమతి పి.సమతా శుక్రవారం సంగారెడ్డి రీజినల్ ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా సమతా మాట్లాడుతూ ఇప్పుడు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగ 921 బ్రాంచీలు ఉన్న బ్యాంక్ గా మారనుందని, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంక్ లను అనుసంధానం చేసి ప్రతి రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఉండేలా చర్యలు తీసుకుందని మిగతా 2లో..

## ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్-తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్పు

### ఎ.రవికిషోర్ రెడ్డి, రీజినల్ మేనేజర్, మహబూబ్ నగర్ రీజియన్

మహబూబ్నగర్, డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య): భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం (డి ఎఫ్ ఎస్) జారీ చేసిన ఉత్తర్వు సంఖ్యF.NO.15/15/2015(E)-RRB తేదీ 13.11.2024 ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఏపీజీవీబీ, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# పేదల భూ హక్కులను కాపాడేందుకే భూ భారతి-2024

మొదటి పేజీ తరువాయి..

మల్లు స్వరాజ్యం, భీం రెడ్డి నర్సింహారెడ్డి,చాకలి ఐలమ్మ లాంటి వారు పోరాటాలు చేసింది భూమి కోసమే. ఈ భూమిని ఆత్మగౌరవంగా, హక్కుగా భావించారు. భూమినే తమ హక్కుగా భావించి సాయుధ రైతాంగ పోరాటం చేశారు..అధికారంతో, అహంకారంతో ఆధిపత్యాన్ని చేలాయించాలని చూసినా భూమిని కాపాడుకోవడంలో వారు విజయం సాధించారు.

ఆ తర్వాత ఎప్పుడు ఏ ఉద్యమం వచ్చినా.. భూమి చుట్టూనే పోరాటాలు జరిగాయి. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దుకు కూడా కొంతమంది భూమిపై ఆధిపత్యం చాలాయించడమే కారణం. యజ మాని హక్కులను కాపాడేందుకు ప్రభుత్వాలు చట్టాలు తీసుకొచ్చాయి. భూమిలేని పేదలకు అసైన్డ్ పట్టాలు ఇచ్చి ఇందిరాగాంధీ పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారు. నిజమైన భూ యజమాని హక్కులను కాపాడాలి. లేకపోతే చదువులేని వారి భూములు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు వీలైనంత మేరకు ప్రజలకు ఉపయోగపడేలా చట్టాలు సవరించాయి.

తన మెదడును రంగరించి మాజీ సీఎం కేసీఆర్ ఒక అద్భుత చట్టాన్ని తీసుకొస్తున్నామని ఆనాడు సభలో చెప్పారు.ధరణి పోర్టల్ కేసీఆర్ సొంతంగా కనిపెట్టింది కాదు. 2010లోనే ఒడిస్సాలో ఈ-ధరణి పేరుతో IL&FS కంపెనీకి అప్పగించింది. అనుభవం, నైపుణ్యం లేని సంస్థకు ఈ-ధరణి పోర్టల్ ఇవ్వడాన్ని 2014లో కాగ్ తప్పు పట్టింది. అలాంటి లోపభూయిష్టమైన ధరణిని కేసీఆర్ ఎందుకు తెలంగాణ ప్రజలపై రుద్దారో చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది.

2018లో IL&FSతో పాటు గాదె శ్రీధర్ కు చెందిన e centric, wissen infotech సంయుక్తంగా కాంట్రాక్టు సాధించుకున్నాయి. క్రిమినల్ నేపథ్యం ఉన్న కంపెనీలను టెండర్లలో నిషేధించే విధానం ఉంది. కానీ కేసీఆర్ ఆ పని చేయలేదు. భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని రకాల బాధ్యతలు ఆ కంపెనీకి అప్పగించారు. ఆ తరువాత IL&FS సబ్సిడరీ కంపెనీ అయిన టెరాసిస్ ధరణి కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ టెర్రాసిస్ లో 99 శాతం షేర్లు ఫిలిప్పిన్స్ దేశానికి చెందిన Falcon SG అనే సంస్థ రెండు దఫాలుగా 2021 లో కొనుగోలు చేసింది. మిగిలిన ఒక్క శాతం వాటా మాత్రం కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్ రాజు కొనుగోలు చేశారు.

ఆ ఒక్క శాతం షేరుతో శ్రీధర్ రాజు టెరాసిస్ కు సీఈవోగా అవతారం ఎత్తారు. Falcon SG (ఫిలిప్పిన్స్) సంస్థలోని 100 శాతం షేర్లు సింగపూర్‌కు చెందిన Falcon investments (Singapore) అనే సంస్థ కొనుగోలు చేసింది. ఈ సింగపూర్ బేస్డ్ కంపెనీలో 100 శాతం వాటాను ఐదు కంపెనీలు కొనుగోలు చేశాయి. Sparrow investments, GW sky, HILL brooks investments, PARADIGME INNVOVATIONS, Quantela INC, Falcon investments (Singapore) . మళ్లీ ఇందులో Sparrow investments అనే సంస్థలో 100 శాతం వాటాలను gate way fund -2 అనే కంపెని చేతుల్లోకి వెళ్లాయి.

ఆ కంపెనీ మూలాలు ఎక్కడ అన్నది గమనిస్తే... పన్ను ఎగవేతలకు, ఆర్థిక నేరాలకు స్వర్గధామంగా పేరుగాంచిన Caymans island అనే దీవిలో ఉన్నాయి. ఐదింటిలో మరో కంపెనీ అయిన HILL brooks investments మూలాలు కూడా పన్ను ఎగవేత, ఆర్థిక నేరాలకు స్వర్గధామంగా భావించే బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్‌లో ఉన్నాయి. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న వారిలో ఎవరూ ఈ దేశానికి చెందిన వ్యక్తులు కాదు. అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తెలంగాణ రైతుల భూముల వివరాలు పెట్టారు.

రెవెన్యూ డిపార్ట్ మెంట్, భూ యజమానికి మధ్య ఉండాల్సిన డేటాను డిజిటల్ పోర్టల్ నెపంతో ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టారు. ఇతర దేశాల్లో ఆర్థిక నేరాల్లో ఇరుక్కుపోయిన సంస్థలకు అప్పగించి.. రైతుల సంపూర్ణ డేటాను వాళ్ల చేతుల్లో పెట్టారు. ఇది ఎంత తీవ్రమైన నేరమో ఒక్కసారి ఆలోచించాలి. ప్రజలకు ద్రోహం చేసి, మోసం చేసి సంపూర్ణ సమాచారాన్ని విదేశీ కంపెనీలకు అప్పగించారంటే.. దీనిపై ఎలాంటి విచారణ చేయాలో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి.

ఎంసీహెచ్ఆర్డీలో అద్భుతమైన సాంకేతిక ఉంది. ఇతర రాష్ట్రాలకు మన సాంకేతికతను అందిస్తున్న పరిస్థితుల్లో వీళ్లు విదేశీ కంపెనీలకు అప్పగించారు. కేసీఆర్ ఆవేశంతో ఊగిపోతుంటే ఆనాడు నాకు అర్థం కాలేదు. ధరణిలో ఎన్నో ఎకరాల భూదాన్ భూములు, ప్రయివేట్ భూముల యజమానుల పేర్లు మారాయి. అగ్రిమెంట్ లోని 9.20 క్లాజ్ ప్రకారం యజమాని పేరు మార్చడానికి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. 9.20.4 క్లాజ్‌లో పేర్కొన్నట్లు ప్రభుత్వ ఆఫీసులో ఉండి పనులు చేయాలి. రెవెన్యూ శాఖకు సంబంధించిన సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పని చేయాలి. తెలంగాణలో కాకుండా విజయవాడలో, బెంగుళూరుకు, ఈశాన్య రాష్ట్రాల నుంచి ధరణిని నిర్వహించారు. ఈ రాష్ట్రంలో,ఈ దేశంలో లేని కంపెనీలకు, విదేశీయులకు అప్పగించి ఆర్థిక నేరాలకు పాల్పడ్డారు. దీనిపై ఎంత కఠినమైన శిక్ష వేయాల్సిన అవసరం ఉందో ఆలోచన చేయాలి.

గోప్యంగా ఉంచాల్సిన సమాచారం ఆ వ్యక్తికి తెలియకుండా ఎవరికీ ఇవ్వొద్దని చట్టాలు చెబుతున్నాయి. కానీ కేసీఆర్, కేటీఆర్ ఇతర దేశాల వ్యక్తులకు ఈ సమాచారం అప్పగించారు. ఇంత ఎంత తీవ్రమైన నేరం? ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లేందుకు చాలా సమా వేశాలు నిర్వహించి భూ భారతి చట్టాన్ని సభ ముందుకు తీసుకొచ్చింది. ధరణిలో పగలు జరగాల్సిన రిజిస్ట్రేషన్ లు అర్థరాత్రి కూడా జరిగాయి. అర్ధరాత్రి రిజిస్ట్రేషన్ లు చేసే వ్యవస్థ ఏ రాష్ట్రంలోనైనా ఉందా?

బండారం బయటపడుతుందనే ఇవాళ చర్చ జరగకుండా ప్రయత్నాలు చేశారు. ఆనాడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫిర్యాదు చేసినా లెక్కచేయకుండా, తిమ్మాపూర్ భూదాన్ భూములను ప్రైవేటు వ్యక్తుల పేరుకు మార్చారు. మా ప్రభుత్వం వచ్చాక కేసులు నమోదు చేశాము. రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో వేల ఎకరాల భూములను బదిలీ చేశారు. ఎక్కడి నుంచైనా, ఏ పేరుకైనా మార్చేలా స్వైర విహారంచేసే అధికారం సంస్థకు అప్పగించారు.

ధరణి అద్భుతమైతే సభలో ఉండి మమ్మల్ని నిలదీయాలి కదా? 80 వేల పుస్తకాల జ్ఞానంతో సృష్టించిన ధరణి గురించి సంపూర్ణంగా వివరించచ్చు కదా? ఎట్టి పరిస్థితుల్లో చర్చ జరగొద్దని తొండి చేయాలని ప్రయత్నించి వెళ్లిపోయారు. ఈ కార్ రేస్ సంస్థ కు చెందిన వ్యక్తి అపాయింట్ మెంట్ అడిగితే నేనే ఇచ్చా. వారు చెప్పాకే వ్యవహారం ఏంటనేది అధికారులతో తెలుసుకున్నా.

ఏసీబీ విచారణ చేస్తున్న సమయంలో, కోర్టులో వాదనలు వినిపిస్తున్న సమయంలో విచారణాధికారులు కక్ష పూరితంగా వ్యవహ రిస్తున్నారని అడ్వాంటేజ్ తీసుకుంటారని దీనిపై ఎక్కువ మాట్లాడటం లేదు. 2023 డిసెంబర్ నుంచి 2024 వరకు జరిగిన అన్ని వివరాలను ప్రజలకు అందిస్తా..

ఈ కార్ రేస్ పై ఏడాదిగా చర్చ జరుగుతున్నా. అసెంబ్లీలో నాలుగు సమావేశాల్లో ఎప్పుడైనా దీని గురించి ఎప్పుడైనా మాట్లాడారా? నిన్నటి నుంచి చర్చ జరగాల్సిందే అని పట్టుబడుతున్నారు. ఎందుకీ అహంకారం? ఏడాదిగా అవసరంలేని చర్చ ధరణి గురించి చర్చ వచ్చినప్పుడే ఎందుకు? కుట్రపూరిత ఆలోచనతోనే చర్చ జరగకూడదని ప్రయత్నించారు.

ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి ఎప్పుడు పిలిచినా ఇక్కడైన, ఎక్కడైనా.. చివరకు వాళ్ల పార్టీ ఆఫీసులోనైన చర్చకు సిద్ధం. 55 కోట్లు చిన్న అమౌంటా? మేం ఒప్పుకోకపోవడం వల్లే ప్రభుత్వం 600 కోట్ల నష్టపోకుండా ఆపగలిగాం. డ్రగ్స్‌తో పట్టుబడితే ఇంట్లో పార్టీ చేసు కోవద్దా అని దబాయిస్తున్నారు.మనం ఏ సాంప్రదాయంలో ఉన్నాం? ఔటర్ రింగ్ రోడ్ అమ్ముకున్న, హెచ్ఎండీఏ ఖిల్లా నుంచి కోట్లు బదిలీ చేసినా ఏమీ అనొద్దు అన్నట్లుగా బీఆరెస్ తీరు ఉంది.

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామనే తీరుగా బీఆరెస్ ప్రవర్తన ఉంది. దీన్ని ప్రభుత్వం ఏ మాత్రం సహించదు. మీరు కూడా కొరడా ఝుళిపించాల్సిన సమయం వచ్చినట్టుంది అధ్యక్షా. హరీష్ రావు పరిస్థితి మాకు అర్థమైంది. చొక్కాలు చించుకోక పోతే ఇంటి దగ్గర కొరడా దెబ్బలు ఉంటాయి. ప్రజల కోసం కొన్ని కొరడా దెబ్బలు తినాలి. మరీ మామకు అంత విశ్వాసం చూపాల్సిన అవసరం లేదు. పేదల భూ హక్కులను కాపాడేందుకే భూ భారతి-2024.



# ఏపీజీవీబీ పేరు తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు

(మొదటి పేజీ తరువాయి)

రీజినల్ మేనేజర్ శ్రీమతి పి.సమతా తెలిపారు. ఇందులో బాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు 493 శాఖలు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు 428 శాఖలు కలిపి మొత్తం 921 శాఖలతో పెద్ద గ్రామీణ బ్యాంక్‌గా అవతరిస్తుంది అని తెలిపారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు చేసే సమయంలో మన బ్యాంక్ సేవలు ఈ నెల 28 నుంచి 31 వరకు పూర్తిగా ఆగిపోనున్నాయని, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపిఐ అనగా ఫోన్ పే, గూగుల్ పే ఇంకా కొన్ని సేవలు పూర్తిగా పనిచేయవని రీజినల్ మేనేజర్ తెలిపారు. కావున మన బ్యాంక్ ఖాతాదారులు ముందుగా గమనించి ఈనెల 27లోపు అత్యవసరమైన బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహించు కోవాలని రీజనల్ మేనేజర్ తెలిపారు.

బ్యాంకు సేవలు తిరిగి 1వ తేదీ జనవరి 2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా అన్ని రకాల సేవలు యధావిధిగా ఖాతాదారులకు అందించడం జరుగు తుందని తెలిపారు. ఈ మార్పు సమయంలో కలిగే అసౌకర్యానికి చింతిస్తూ రేపటి మెరుగైన సేవల కోసం జరిగే ఈ మార్పుకి సహకరించ వలసిందిగా లిరీజినల్ మేనేజర్ శ్రీమతి పి.సమతా ఖాతాదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశం లో రీజినల్ ఆఫీసు అధికారులు చీఫ్ మేనేజర్ పి.హరీష్, సీనియర్ మేనేజర్ బి.వి.యస్ రామకృష్ణ, ఇతర అధికారులు సిద్ధార్థ, సత్తి రెడ్డి, నవీన్, ప్రవీణ్, వేంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్-తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్పు

(మొదటి పేజీ తరువాయి)

తమ కార్యకలాపా లను విభజించడం జరుగుతుంద మహబూబ్నగర్ రీజినల్ మేనేజర్ ఏ. రవి కిషోర్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 493 ఏపీ జి వి బి శాఖలు వచ్చేనెల జనవరి 1 నుండి హైదరాబాద్ ప్రధాన కార్యాలయం గా ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టి జి బి) తో విలీనం చేయబడుతుంది. ఈ క్రమంలో విభజన మరియు విలీన ప్రక్రియలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా ఈనెల 28 నుండి నుండి 31 వరకు అన్ని శాఖలలో బ్యాంకింగ్ సేవలు మరియు అన్ని ఆన్లైన్ లావాదేవీలు (యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్ ) అందుబాటులో ఉండవు. కావున ఇట్టి అసౌకర్యానికి ఖాతాదారులు గమనించగలరని ఆయన తెలిపారు.

తిరిగి మా బ్యాంకింగ్ సేవలు జనవరి 1 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందు బాటులో ఉంటాయి అని తెలిపారు. కావున మా యొక్క ఖాతాదారులందరూ మాకు సహకరించి వారి యొక్క ఆర్థిక లావాదేవీలను తదనుగుణంగా 27.లోపు పూర్తి చేసుకోగలరని ఆయన ఖాతాదారులకు విజ్ఞప్తి చేశారు. .తెలంగాణ రాష్ట్రంలోని ఏపీజీవీబీ శాఖలకు సంబంధించిన ఖాతాదారులు ఏటీఎం కార్డు మార్చుకొనుటకు మొబైల్ నెట్వర్కింగ్, బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు యు పి ఐ సేవలను తిరిగి రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు జనవరి 1.నుండి మీయొక్క శాఖను సంప్రదించగలరనీ ఆయన పేర్కొన్నారు. మా విలువైన ఖాతాదారులకు మరింత విలువైన సేవలు అందించ డానికి సంసిద్ధంగా ఉంటామని ఏపీజీవీబీ మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ ఏ. రవి కిషోర్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ అసెంబ్లీ రణరంగం

(మొదటి పేజీ తరువాయి)

నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీ రణరంగంగా మారింది.

సభలో తమకు కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. దళిత ఎమ్మెల్యేలకు చెప్పు చూపించారని మండిపడ్డారు. షాద్‌నగర్ ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. దీంతో అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. స్పీకర్ పోడియం వైపు బీఆర్ఎస్ సభ్యులు దూసుకెళ్లారు. వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య తోపులాట జరిగింది. ఒకరిపై ఒకరు వాటర్ బాటిల్స్, పేపర్లు విసురుకున్నారు. ఒక్కసారిగా సభలో గందరగోళం నెలకొంది. దాంతో సభను 15 నిమిషాల పాటు అసెంబ్లీ స్పీకర్ వాయిదా వేశారు. స్పీకర్‌పై బోధ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేపర్ల కట్ట విసిరారని కాంగ్రెస్ సభ్యులు అంటున్నారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కూడా పేపర్లు చింపి విసిరేశారు. స్పీకర్ పోడియం మెట్లపైకి హరీష్‌రావు వెళ్లారు. పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేల వైపుకు దూసుకురావడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేయి చూపించి హెచ్చరించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దళిత స్పీకర్‌ను అవమానించేలా సభలో వ్యవహ రించారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటున్నారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. సభలో ఒక్క మంత్రి కూడా ఎందుకు లేరని ప్రశ్నించారు. అసెంబ్లీ అంటే మంత్రులకు ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుందని అన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌పై చర్చకు స్పష్టమైన హామీ ఇస్తేనే తాము సభ సాఫీగా జరగ డానికి సహకరిస్తామని అన్నారు. ఒక సభ్యునిపై కేసు పెట్టారని.. సభ నడుస్తున్నప్పుడు ఆ సభ్యునికి వాస్తవం చెప్పుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. కేటీఆర్‌పై పెట్టింది ముమ్మాటికీ అక్రమ కేసే అని హరీష్‌రావు అన్నారు.

హరీష్‌రావు వ్యాఖ్యలపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడారు. కొందరు మంత్రులు శాసనమండలిలో ఉన్నారని చెప్పారు. భూభారతి బిల్లుపై చర్చ పూర్తి కానివ్వాలని అన్నారు. బిల్లుపై చర్చ పూర్తయిన తర్వాత సభ్యులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఒక సభ్యుని కోసం సభా సమయాన్ని వృథా చేయడం సరికాదని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. ఈ కార్ రేసింగ్ శాసనసభలో చర్చించే అంశమే కాదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గవర్నర్ ఆమోదం తెలిపి ఏసీబీ కేసు కూడా నమోదు చేసిందని గుర్తు చేశారు.

### ఈ కార్ రేస్‌పై ఎప్పుడైనా ఎక్కడైనా

# చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

నేను జాగ్రత్త పడడం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి. ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై ఏసీబీ విచారణ సాగుతోంది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సాగుతోంది కాబట్టి ఎక్కువ వివరాలు వెల్లడించలేను.

న్యాయపరంగా చిక్కులు లేకుంటే ఈ వ్యవహారంపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం. అవసరమైతే బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం. రూ.55 కోట్లు చిన్న విషయం కాదు.' అని రేవంత్ పేర్కొన్నారు. కాగా, ఈ ఫార్ములా కార్ రేస్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలన కలిగిస్తోంది. దీనికి సంబంధించి కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేయగా.. అసలది కేసే కాదని.. ఇది ఓ చిల్లర కేసని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఫార్ములా వన్ ఈ కార్ రేస్ వ్యవహారంపై సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. అయినా ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. 'హైదరాబాద్‌ను ఇన్నోవేషన్, రీసెర్చ్, మ్యానుఫాక్చరింగ్ హబ్ కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్ రేస్ నిర్వహించాం. తాము తొలుత ఫార్ములా - 1తో సంప్రదిస్తే వారు రామన్నారు. ఎన్నో తంటాలు పడి ఒప్పించాం. 2023లో ఫిబ్రవరిలో మేము నిర్వహించిన రేస్ చూసి కేంద్ర మంత్రులు, బడా పారిశ్రామిక వేత్తలు సైతం మెచ్చుకున్నారు. రేవంత్ సర్కార్ కుంభకోణం, లంబకోణం అని కేబినెట్‌లో ఏదో సాధించినట్లు లీకులిస్తున్నారు.' అని మండిపడ్డారు.

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. ఇక, మరో వైపు విపక్ష ఎంపీల ఆందోళనతో రాజ్యసభను సైతం ఛైర్మన్ జగదీప్ దన్‌ఖడ్ వాయిదా వేశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో (చితినిబిုస ఘ၊బబతినీని) ఉభయ సభల్లోనూ విలువైన సమయం వృథా అయ్యింది. లోక్‌సభ భారీ అంతరాయాలను ఎదుర్కొంది. మూడవ సెషన్‌లో 65 గంటలు, మొత్తం మూడు సెషన్‌లలో కలిపి 70 గంటలకు పైగా సమయాన్ని కోల్పోయింది. నవంబర్ 25న ప్రారంభమైన పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. డిసెంబర్ 19న లోక్‌సభలో గొడవ, ప్రతిపక్ష ఎంపీల నిరసనల నేపథ్యంలో పార్లమెంటు సమావేశాలు ఆకస్మికంగా ముగిశాయి. శుక్రవారం ఉభయ సభలూ నిరవధికంగా వాయిదాపడ్డాయి.మరో వైపు ఈరోజు ఉదయం పార్లమెంట్ ఆవరణలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర.. ఇండియా కూటమి ఎంపీలు నిరసనకు దిగారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ను అవమానించిన కేంద్రమంత్రి రాజీనామా చేయాలని విజయ్ చౌక్ వద్ద విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. దీంతో ఇండియా కూటమి సభ్యుల తీరుపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా మర్యాదలను సభ్యులు కాపాడాలన్నారు.. సభలో ధర్నాలు, ప్రదర్శనలు చేయడం సరికాదని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. కాగా, అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభ మొదటి సెషన్‌లో 5 గంటల 37 నిమిషాలు వృథా అయ్యాయి. రెండవ సెషన్‌లో గంటా 53 నిమిషాలు, ముగింపు సెషన్‌లో ఆశ్చర్యకరంగా 65 గంటల 15 నిమిషాలు లోక్‌సభ కోల్పోయింది. లోక్‌సభ తొలి సెషన్‌లో ఏడు, రెండో సెషన్‌లో 15, మూడో సెషన్‌లో 20 సమావేశాలు జరిగాయి. తొలి సెషన్‌లో ఏడు గంటలు, రెండో సెషన్‌లో 33 గంటలకుపైగా, మూడో సెషన్‌లో 21.7 గంటలపాటు చర్చల్లో ఎంపీలు పాల్గొన్నారు. మరోవైపు రాజ్యసభ తొలి సెషన్‌లో 34.16 గంటల పాటు చర్చ జరిగింది. రెండో సెషన్‌లో చర్చా సమయం 115.21 గంటలకు పెరిగింది. అయితే మూడవ సెషన్‌లో చర్చల సమయం 62 గంటల కనిష్టస్థాయికి పడిపోయింది.

# చట్టాలు మహిళల సంక్షేమం కోసమే..

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర మనస్పర్థలతో విడివిడిగా నివసిస్తున్న దంపతుల వైవాహిక బంధాన్ని రద్దు చేస్తూ ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో భార్యకు శాశ్వత భరణం కింద రూ.12 కోట్లను నెలలోగా చెల్లించాలని భర్తను ఆదేశించింది. అతడిపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేసింది.

భార్య తరఫున గట్టిగా బేరసారాలు చేసేందుకు భర్త, అతని కుటుంబ సభ్యులపై తీవ్రమైన నేరారోపణలు చేయటం కూడా పరిపాటిగా మారిందని ధర్మాసనం ఆక్షేపించింది. ఈ డిమాండ్లలో అత్యధికంగా ఆర్థికపరమైనవే ఉంటున్నాయని ధర్మాసనం తెలిపింది. గృహ హింస ఫిర్యాదులతో రంగంలోకి దిగే పోలీసులు కూడా భర్త తరఫు బంధువుల్లో వృద్ధులను, అనారోగ్యంతో ఉన్నవారిని కూడా అరెస్టు చేసి బెయిల్ రాకుండా చేస్తున్నారని, ఈ ఘటనలన్నీ గొలుసుకట్టు మాదిరిగా ఉంటాయని పేర్కొంది. తన భర్తకు రూ.5 వేల కోట్ల ఆస్తులున్నాయని, అతడి తొలి భార్యకు రూ.500 కోట్లను భరణంగా ఇచ్చారు కనుక తనకూ అదే స్థాయిలో చెల్లించాలన్న పిటిషనర్ వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది. కుటుంబ కోర్టు నిర్ణయించిన రూ.12 కోట్ల భరణాన్ని ఖరారు చేసింది. విడాకులు తీసుకున్న తర్వాత మాజీ భర్తకు వ్యాపారంలో నష్టాలు వచ్చి దివాలా తీస్తే మాజీ భార్య వచ్చి ఆ కష్టాల్లో ఏమైనా భాగం పంచుకుంటుందా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

# ఫార్ములా ఈ- రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమే

**అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నాయి**

**తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం**

**కేటీఆర్ పై టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ విమర్శలు**

హైదరాబాద్,డిసెంబర్20(వార్త వేదిక సూర్య): ఫార్ములా ఈ-రేస్ కేసులో తాను కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకోవడంపై రియాక్ట్ అయ్యారు టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్. ఫార్ములా ఈ- రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమేనన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నాయన్నారు. తనకు తానే కేటీఆర్ సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక అక్రమ కేసు ఎలా అవుతుందని సూటిగా ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు అయినందున కోర్టులో తేల్చుకోవాలని సూచన చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ఈ-రేస్‌లో హెచ్ఎండీఏ భాగస్వామ్యం కాకపోయినా విదేశీ సంస్థకు ఆనాడు 55 కోట్ల నిధులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అంతేకాదు మూడేళ్ల పాటు రేసింగ్ జరిగేలా 600 కోట్లతో ఒప్పందం జరగలేదా? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. ఫార్ములా ఈ రేస్ వల్ల హైదరాబాద్ ప్రతిష్ట ఏ మాత్రం పెరగలేదన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్ జాములు చేసి ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించారని మండిపడ్డారు. ఆధారాలు కనిపిస్తున్నా అక్రమాలకు పాల్పడలేదని కేటీఆర్ బుకాయించడాన్ని తప్పుబట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీలకు నిధులు మంజూరు ఎలా చేస్తారని అన్నారు. హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో అధికారులు బలిపశువులుగా మారారని చెప్పుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా హుస్సేన్‌సాగర్ చుట్టూ ఫార్ములా ఈ రేసు కోసం 2.8 కి.మీల ప్రత్యేక ట్రాక్‌ను ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. నిబంధనలను అతిక్రమించి ప్రజలను ఇబ్బంది పెట్టడం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడమా? బీఆర్ఎస్ నేతల దోపిడీతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీశారని, ఏం చేసినా వారి స్వలాభం కోసమేనన్నారు. ప్రజలు ఛీకొట్టి గద్దె దింపినా అధికారంలో ఉన్నామనే భ్రమలతో కేటీఆర్ బెదిరింపు వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు.

కేసులో అధికారులకు సహకరించాల్సిన కేటీఆర్, అహంకారంతో విర్రవీగుతూ ఉద్యమకారులంటూ కేసుకు సంబంధం లేని మాటలు చెప్పడంపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్యే మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు .

# కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి..

అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 30 లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఏసీబీ విచారణకు సహకరించాలని కేటీఆర్ ను హైకోర్టు ఆదేశించింది. ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చని తెలిపింది. తదుపరి విచారణ ఈనెల 27కి వాయిదా వేస్తూ తీర్పు వెలువరించింది.

ఫార్ములా ఈ-కార్ రేసింగ్ లో తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని కోరుతూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం, ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఏబీసీ తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్.. హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం ఇరువర్గాల వాదనలు వినింది.

కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం, తెలంగాణ ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ ఎక్కడా లబ్ధి పొందలేదని న్యాయస్థానానికి సుందరం తెలిపారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఏసీబీ కేసు నమోదు చేసిందని, ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి, అసలు ఆధారాలే లేవని చెప్పారు. కేటీఆర్ లబ్ధి చేకూరినట్లు ఎక్కడా నిరూపితం కాలేదని చెప్పారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం కేటీఆర్‌ను వారం రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది.

ఒక ప్రైవేట్ సంస్థకు లబ్ధి చేకూర్చినట్టు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారని, కానీ సదరు ప్రైవేట్ సంస్థను నిందితుల జాబితాలో చేర్చలేదని కేటీఆర్ పిటిషన్ లో తెలిపారు. 2023 అక్టోబర్ 30న చేసుకున్న అగ్రిమెంట్ ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు రాదని చెప్పారు. అగ్రిమెంట్ కు ముందు నిధులు పంపడం ఎఫ్ఈఓ ఉల్లంఘన కాదని తెలిపారు. ముందుగా చేసుకున్న అగ్రిమెంట్ కు ఇది కొనసాగింపు మాత్రమేనని చెప్పారు.

అగ్రిమెంట్ ద్వారా తాను వ్యక్తిగతంగా లాభపడినట్టు ఎఫ్ఐఆర్ లో పేర్కొనలేదని కేటీఆర్ తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నేతల అరెస్ట్ లు ఉంటాయని ఒక మంత్రి బహిరంగంగానే మాట్లాడారని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నేతలను టార్గెట్ చేసి, ఏదో ఒక కేసు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని పిటిషన్ లో పేర్కొన్నారు.

### వచ్చే ఐదేళ్లలో ఈవీ రంగం

# వేగంగా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నితిన్ గడ్కరీ గురువారం (డిసెంబరు 19) వెల్లడించారు. ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగుతుందని అంచనా వేశారు. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి. మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా EVలు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. ఇది మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే చాలా తక్కువ. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి, మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మరియు డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా EVలు రిజిస్టర్ అయ్యాయి, విభాగాల్లో మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే తక్కువ. కానీ 2030 నాటికి పరిస్థితి పూర్తిగా మారుతుందని మంత్రి అన్నారు. ఈవీ పర్యావరణ వ్యవస్థలో సుమారు 5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ప్రస్తుతం రూ.4.50 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ ఐదు రెట్లు పెరిగి 2023 నాటికి రూ.20 లక్షల కోట్ల మార్కెట్‌కు చేరుకుంటుందని, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ ఈవీ హబ్‌గా మారాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈవీల ఫైనాన్స్ మార్కెట్ పరిమాణం కూడా రూ.4 లక్షల కోట్లకు చేరొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం '8వ క్యాటలిస్ట్ కాన్ఫరెన్స్ ఆన్ సస్టెయినబిలిటీ ఆఫ్ ఈవీ వెహికల్ ఇండస్ట్రీ- ఈవీఎక్స్‌పో 2024' సమావేశంలో మంత్రి ఈ మేరకు వెల్లడించారు.

రవాణా రంగం నుంచే 40 శాతం వాయు కాలుష్యం నమోదవుతోందని, అలాగే శిలాజ ఇంధనాల దిగుమతులు రూ.22 లక్షల కోట్ల స్థాయికి చేరినట్లు తెలిపారు. ఇది అతి పెద్ద ఆర్థిక సవాలుగా ఇది మారిందని వివరించారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం హరిత ఇంధనంపై అధికంగా దృష్టి సారిస్తోందని, మొత్తం విద్యుత్‌లో 44 శాతం సౌర విద్యుత్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జల విద్యుత్, సౌర విద్యుత్, హరిత విద్యుత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# కొత్త మున్సిపాలిటీకి చిలుకూరు బాలాజీ పేరు పెట్టాలి

మొయినాబాద్ డిసెంబర్ 20( వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర తిరుపతిగా పేరొందిన చిలుకూరు బాలాజీ పేరును కొత్త మున్సిపాలిటీకి పెట్టాలని చిలుకూరు మాజీ ఉపసర్పంచ్లు సుధాకర్ రెడ్డి ఆంధ్రా నాయకులు జె.సత్యనారాయణ ముదిరాజ్, పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హిమా యత్ నగర్ చౌరస్తాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకున్న మున్సిపాలిటీలను అభినందిస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పేరు కాకుండా రాష్ట్ర



వ్యాప్తంగా గుర్తింపు పొందిన తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన చిలుకూరు బాలాజీ పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. మొయినాబాద్ మండలంలోనే అత్యధిక రెవెన్యూతో పాటు జనాభా, ఓటర్లు మండలంలోనే అధికంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంలో మొయినా బాద్ కాకుండా చిలుకూరు బాలాజీ పేరును పెడితే బాగుంటుందని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చొరవతో చిలుకూరు బాలాజీ పేరును పెట్టేలా చూడాలని వారు కోరారు. ఈ సమావేశంలో, మక్బుల్, శ్రీనివాస్ ముదిరాజ్ రాజేందర్ గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్

ఎల్ బి నగర్, 20డిసెంబర్, (వార్త వేదిక సూర్య):
సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మంది పేదలకు మేలు చేకూరుస్తూ, వారికి వైద్యభారాన్ని తగ్గిస్తుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు.

వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన ఏడుగురు మధుయాష్కీ గారిని సంప్రదించగా.. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. మన్సురాబాద్ కు చెందిన దోసపాటి అంజమ్మ (రూ.42,500/-), వనస్థలిపురానికి చెందిన పీవీవీ సత్యనారాయణ (60,000/-), బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ చెందిన పుష్పమ్మ (60,000/-), గడ్డం శ్రావణ్ (60,000/-) లకు, హయత్ నగర్ కు చెందిన వెంకట సువర్ణ (60,000/-), హస్తినాపురం కు చెందిన స్వరూపారాణి ( 55,000/-) , అంబర్ పేటకు చెందిన (26,000/-) చెక్కులను: పంపిణీ చేశారు.

కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, బుడ్డసత్యనారాయణ, కుట్ల నరసింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, కాంగ్రెస్



నాయకులు విజయభాస్కర్ రెడ్డి, స్వర్ణ మాధవి, సామ మహేశ్వర్ రెడ్డి, ఉమేష్ గౌడ్ శ్రావణ్ రెడ్డి , దాము మహేందర్ యాదవ్, కోటగిరి శ్రీనివాస్, గుర్రం చంద్రశేఖర్, కొండోజు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు కేఎల్ఆర్ భూ పరిశీలన

### 22న తుక్కుగూడలో క్రైస్తవులకు విందు
### మత సామరస్యం చాటేలా సభ ఏర్పాట్లు
### కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం (వార్త వేదిక సూర్య):
25న క్రిస్మస్ పండుగ సందర్భంగా ముందస్తు వేడుకలను నిర్వహించనున్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో విశాలమైన ప్రాంగణాన్ని పాస్టర్లు, క్రైస్తవ సోదరులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కేఎల్ఆర్, మాట్లాడుతూ... అన్ని మతాల సారాంశం ఒక్కటేనన్న విశ్వాసాన్ని కాంగ్రెస్ నమ్ముతుందన్నారు.



మత విశ్వాసాన్ని, సామరస్యాన్ని పాటించేందుకు క్రిస్మస్ వేడుకలను జరుపుతున్నామని కిచ్చెన్నగారు తెలిపారు. ఈనెల 22 ఆదివారం సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు జరగనున్న క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ సోదరులు కుటుంబాలతో పాల్గొనాలని లక్ష్మారెడ్డి కోరారు. భూమి చదును చేయటం, వచ్చే అతిథులకు



భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ సదుపాయాల్లో లోటు రాకుండా కమిటీలు తన కార్యాలయ సిబ్బంది పని చేయాలని కేఎల్ఆర్ సూచించారు.

ఈకార్యక్రమంలో న్యాయవాది ఇజ్రాయెల్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్‌కు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

### అమిత్ షాను బర్తరఫ్ చేయాలి: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
### రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని అవమానించటం తగదు
### తుక్కుగూడ చౌరస్తాలో బాబా సాహెబ్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన కేఎల్ఆర్

మహేశ్వరం (వార్త వేదిక సూర్య):
భారత రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలకు ఎంతో మేలు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని కీర్తించడం. బీజేపీకి కంటగింపుగా మారిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. టీ.పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు తుక్కుగూడ మున్సిపాలిటీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన చేపట్టారు కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేఎల్ఆర్ హాజరయ్యారు.

కాంగ్రెస్, దళిత, బహుజన నాయకులతో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు కేఎల్ఆర్ మాట్లాడుతూ.అంబేద్కర్,పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు అందేలా రాజ్యాంగం రూపొందించిన మహనీయుడిని అవమానించటం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అన్నారు కేఎల్ఆర్. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, దళిత, బహుజన సంఘాలు, అంబేద్కర్, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ, అమిత్ షా,కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సర్కిల్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

మహేశ్వరం (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జిల్లెలగూడా అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి, రాజ్యాంగంపై చర్చ సందర్భంగా అమిత్ షా... ఈ మధ్య అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అనటం ఫ్యాషన్ అయింది. ప్రతిపక్షాలు తరచూ దేవుడి పేరు స్మరించి ఉంటే స్వర్గానికి చేరుకునేవారని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అమిత్ షా వ్యాఖ్యల పై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. అందులో భాగంగా నేడు జిల్లెల గుడాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్,పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి, మౌనిక శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు సిద్దేశ్వర చారి, రమేష్ సైదులు, శ్రీనివాస్ రెడ్డి, సుంకయ్య సోషల్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సోషల్ మీడియా రాష్ట్ర ఆర్గనైజేషన్ సభ్యుడు ఐతరాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛభారత్ స్ఫూర్తి ప్రదాత సంత్ గాడ్గే బాబా వర్ధంతి వేడుకలు

### మాజీ కార్పొరేటర్ ముద్ద గౌని లక్ష్మీప్రసన్న

ఎల్ బి నగర్, 20డిసెంబర్, (వార్త వేదిక సూర్య):
కర్మాన్‌ఘాట్‌లోని భగత్ సింగ్ యువజన సంఘం కమ్యూనిటీ హాల్ నందు బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పెదపూర్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలోస్వచ్ఛభారత్ స్ఫూర్తి ప్రదాత సంత్ గాడ్గే బాబా వర్ధంతి సందర్భంగా శుక్రవారం బి.యన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సంత్ గాడ్గే



బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం, స్వచ్ఛ భారత కార్యక్రమం, పేదవారికి, జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మద్దెల వినయ్ కుమార్, యం వి రావు, పగడా లక్ష్మణ్, వెంకటేశ్, సైదులు, కె. రమేష్, లాల్, నాగిళ్ళ జగన్, రాము, రత్నం సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# వినతిపత్రాన్ని ప్రభుత్వానికి అందజేస్తాం

### టీపీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్

మొయినాబాద్ సంబర 20 (వార్తావేదిక సూర్య):
నాయకుల, గ్రామస్తుల వినతిపత్రాన్ని ప్రభుత్వానికి అందించే కృషిచేస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ భీమ్భరత్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అజీజ్ నగర్ లో గల భీమ్ భరత్ కార్యాలయంలో చిలుకూరు గ్రామస్తులు వినతిపత్రాన్ని గౌరీసతీష్, భీమ్ భరత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపాలిటీ కాకుండా చిలుకూరు బాలాజీ పేరును పెట్టాలని కోరుతూ దీనికి ప్రభుత్వానికి అందజేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామనీ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో వీరభద్రస్వామి, కనగళ్ల రాజు, , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి

### - మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్

మహేశ్వరం (వార్త వేదిక సూర్య): మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ ఒకటో వార్డు దేవేందర్ నగర్ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించడం జరిగింది సుమారుగా 20 లక్షల రూపాయలతో 12 రోడ్లకు సంబంధించిన మిగులు రోడ్లను పూర్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుక్కుగూడ మున్సిపల్




చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్, పాల్గొన్నారు మరియు 1వ వార్డు కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్ ,కాలనీ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు చైర్మన్, మాట్లాడుతూ తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రతి ఒక్క వార్డులో అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది మరియు రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది..

# సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలకు ముఖ్య అతిథిగా తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజ గౌడ్

మహేశ్వరం (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం మండలం తుక్కుగూడలో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఖో ఖో ఫైనల్ మ్యాచ్ తుక్కుగూడ వర్సెస్ సరూర్నగర్ జట్లు రావడం జరిగాయి ఆ యొక్క ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా తుక్కుగూడ మున్సిపల్ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్, రావడం



జరిగింది.. ఫైనల్ మ్యాచ్‌లో విజేతగా నిలిచిన మహేశ్వరం జట్టు మొదటి బహుమతి గెలుపొందారు. ద్వితీయ బహుమతి సరూర్నగర్ జుట్టు రావడం జరిగింది వారికి చైర్పర్సన్ చేతుల మీదగా బహుమతులు గెలుపొందిన జట్లు అందుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి, కౌన్సిలర్స్ జపాల భావన సుధాకర్, రాజమోని రాజు మరియు ఈ యొక్క టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసనలు

### అంబేద్కర్ విగ్రహాల వద్ద శాంతియుతంగా చేపట్టాలిన మహేశ్వరం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్ పిలుపు

మహేశ్వరం వార్త వేదిక సూర్య :
కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పిలుపునిచ్చారు.టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల దగ్గర శాంతియుత నిరసనలు చేయాలని కెఎల్ఆర్, కోరారు. డాక్టర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు కేంద్రమంత్రి అమిత్ షా బేషరతుగా



క్షమాపణలు చెప్పాలని లక్ష్మారెడ్డి, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అంబేద్కర్ అభిమానులు, మేధావులు, జర్నలిస్టులు పాల్గొనాలని కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి, తెలిపారు.








# జయ జయధ్వానాల మధ్య శ్రీ హరి హర అయ్యప్పస్వామి పల్లి వేట

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్తా వేదిక సూర్య):**
శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు 19వ సంవత్సర మండల పూజా కార్యక్రమాల్లో భాగంగా పల్లి వేట కార్యక్రమం అయ్యప్పల జయ జయ ధ్వనాల మధ్య కనుల పండు గగా గుర్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.





బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి హెూమము, కలశ పూజ, స్వామి వారికి నవాభిషేకాలు, దేవత ఆహ్వనము, బలిహరణం, కార్యక్రమాలు నిర్వహించుకుని స్వామి వారు ఊరేగింపుగా శ్రీర యాదాద్రి రైస్ ఇండస్ట్రీస్ వద్ద ఏర్పాటుచేసిన పుంగావనములో పూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం ఆలయంలో స్వామివారికి పవళింపు సేవా కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ అయితే రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు, సేనాధిపతిగా ఉపేందర్ గురుస్వామి, మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్, బిల్లా వెంకటేష్, ముఖ్య సలహా దారు పసుపు నూరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురు స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల్ల రాములు గురు స్వామి, తన్నీరు శ్రీను స్వామి, ఆలే నరేష్ స్వామి, అయిత శ్రీను, చింత రవి, చంద మహేందర్, చామ నాగేందర్, మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్, ఇరుకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 5వ బహుజనుల జ్ఞాన జాతర పోస్టర్ ఆవిష్కరించిన మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా. బైరి నరేష్

**ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజి ముందు ఏం ఎన్ ఎస్,ఎస్ ఎస్ ఎఫ్ ,జ్ఞాన జాతర నిర్వహణ కమిటీతో కలిసి కార్యక్రమం**

**జాతర జయప్రదం చేయాలని పిలుపు**

**జాతరకు తమ సహకారం అందిస్తా - బైరి నరేష్**

**ఓయు /వార్తా వేధిక సూర్య:**
జనవరి 1,2,3 తేదీల్లో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామంలో నిర్వహించబోయే 5వ బహుజనుల జ్ఞాన జాతర కార్యక్రమం జయప్రదం చేయాలి. మూడ నమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ భైరీ నరేష్ అన్నారు. ఈ మేరకు హైదారాబాద్ లోని ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటి ఆర్ట్స్ కాలేజి ముందు ఆయన 5వ బహుజనుల జ్ఞాన జాతర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వ్యవస్థకి పునాధులైనటువంటి మనువాద సమాజాన్ని వ్యతిరేకిస్తూ సావిత్రిభాయి పూలె దంపతులు మహిళల సాధికారత మరియు ఆత్మ గౌరవం కోసం జనవరి 1, 1848 నాడు పాఠసాలను ప్రత్యక్షంగా అన్ని వర్గాలకు ప్రారంభించిన మన సమాజంలో ఉన్నటువంటి పురుషాధిక్య పితృసామ్య సమాజాన్ని వ్యతిరేకిస్తూ మాతృసామ్య సమాజాన్ని నిర్మించడానికి పోరాటం చేసింది. అదే విధంగా ఇదే జనవరి 1, 1818న మూడు రోజుల భీకర యుద్ధంలో పీశ్వా సైన్యాన్ని – మహర్ సైనికులు బ్రిటీష్ వారి తరపున యుద్ధం చేసి ఘన విజయాన్ని సాధించారు. ఈ ఘన



విజయాన్ని'శౌర్య దివాస్'గా జరుపుకుంటాము ,జనవరి 3న సావిత్రి భాయి పూలే జన్మదిన సందర్భంగా ఆ తల్లి ధైర్య సాహసాలకు మరియు సమాజాభివృద్ధికి చేసిన సేవలను గుర్తి చేసుకోవడానికి... ఈ జాతరను ప్రారంభించడం చాలా మంచి విజయం అని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ "బహుజనుల జ్ఞాన జాతర'లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జాతర నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేదంత్ మౌర్య, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు బైరి అచ్యుత్ రాజ్, వనపర్తి జిల్లా యూత్ సభ్యులు పగడాల లోకేష్,ప్రోజెక్ట్ నవయాన హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు వెంగళపూడి విజయ్ , జర్నలిస్ట్ నగేష్,5వ బహుజనుల జ్ఞాన జాతర నిర్వహణ కమిటీ సభ్యులు కొండగుర్ల రజినీకాంత్ గోమస సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 21 (వార్తా వేదిక సూర్య)**
సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు . శుక్ర వారం నాడు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డి , మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ ప్రాంత రైతుల దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న బునాదిగాని కాల్వ పనులకు 265 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం ఆనందంగా ఉందని , గత పదేళ్ళలో బిఆర్ఎస్ నాయకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని గెలిచిన ఏడాది లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక శ్రద్ధతో గోదావరి జలాలను బిక్కేరు వాగులో ప్రవహింప చేయడం ఇటు మరుగున పడిన బునాదిగాని కాల్వ పనులకు ఉపక్రమిస్తు 265 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం వారి ప్రజాపాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ నరేందర్




గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,మాజీ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జన్నాయికోడే నగేష్,పట్టణశాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్ ,మాజీ ఎంపీటీసీ దీగోజు నర్సింహచారి,కట్టెకోల హన్మంత్ గౌడ్,బత్తిని ఉప్పలయ్య గౌడ్, జెట్ట ధనుజయ్య, ఏద్దు వెంకన్న, ఎలాగందుల శ్రీను,తవిటి రాములు కొండపల్లి ముత్యాలు గడ్డం వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ గౌడ్, అంబటి కిరణ్ గుండెగాని కిరణ్, మహేష్, భారత్, నరేష్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పురోహిత బ్రహ్మ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ సరబోజి వెంకటేశ్వరచార్యులుకు అభినందనలు వెల్లువ

**గుండాల వార్తవేదిక సూర్య డిసెంబర్ 20:**
శుక్రవారం సుద్దాల గ్రామం శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ పురోహితులు సరబోజు వెంకటేశ్వర చార్యులకు అభినందనలు వ్యక్తం చేశారు జై గౌడ్ ఉద్యమ తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ దంతూరి శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వారు చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల సనాతన ధర్మ ప్రచారం పట్ల అభినందనలు వ్యక్తం చేశాడు.

సుద్దాల గ్రామంలో బ్రహ్మశ్రీ సరబోజు వెంకటేశ్వర చార్యులు ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జ్యోతిషాలయం ఆధ్వర్యంలో వివిధ రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు పూజలు గ్రామ ప్రజలకు ఉపయోగకరమైన గ్రహ తిధి బలాలు తెలియజేస్తూ వివాహ గృహప్రవేశ మరియు అన్ని రకాల శుభకార్యాలు జరుపుతూ పుట్టిన



తేదీని అనుసరించి పూర్తి జాతకాన్ని రాసి ఇవ్వడం నవీన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పూర్తి జ్యోతిష్యాన్ని గ్రాఫలాలను అందజేస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న బ్రహ్మ శ్రీ అవార్డు గ్రహీత వెంకటేశ్వర చార్లను అభినందించారు.

అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి జై గౌడ్ ఉద్యమ జిల్లా నాయకులు బత్తిని మహేష్ గౌడ్ మాట్లాడుతూ భక్తాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిలో పురోహితుల కృషిని మరియు ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేస్తూ సనాతన ధర్మ ప్రచారాన్ని కొనసాగిస్తున్న రోహితులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఇందులో భాగంగా శ్రీ హనుమాన్ జ్యోతిషాలయం యొక్క విస్టింగ్ కార్డును విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చెయ్యాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్తా వేదిక సూర్య):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అవమాన పరిచే అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖమంత్రి అమిత్ షా ను వెంటనే క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని సిఐటియు 6 జిల్లా ఆద్యక్షులు దాసరి పాండు డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యం రైతు బజార్ వద్ద అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని కులాల అన్ని వర్గాల అభివృద్ధి కోసం,దేశ ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతో శ్రమించిన భారత రాజ్యాంగం నిర్మాత డాఎంబాబా సాహెబ్ అంబేద్కర్ను అవమానించే వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ. నాయకులు అరుణ్,రవి,నరేందర్,ఎల్లాష్,పాయిం,బాలమని,లక్ష్మి తదితరలు పాల్గొన్నారు.

## జీనియస్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్తా వేదిక సూర్య):**
భువనగిరి పట్టణంలోని జీనియస్ పాఠశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు జీసస్ కు సంబంధించిన




నాటికలు, నృత్యాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మేరీమాత ,జీసస్, శాంతా క్లాజ్ వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ పాఠశాల ప్రిన్సిపాల్ బి. స్వర్ణలత,ఏఓ జి. రవి, ఉపాధ్యాయ బృందం , వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంకు, మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు

**- ఎమ్మెల్యే కుంభం కు పాలాభిషేకం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్తా వేదిక సూర్య):**
బుణాధి గాని, పిలాయిపల్లి ధర్మారెడ్డి సాగునీటి కాలువలకు ప్రభుత్వం 475 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా శుక్రవారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామ చెరువులు వద్ద కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రైతులు పార్టీ నాయకులు



కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్ భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు భువనగిరి మండలం మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి మరియు మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ చుక్క స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ కొండల్ రెడ్డి బొల్లేపల్లి అశోక్ మాజీ ఉప సర్పంచి మైలారం వెంకటేష్ మండల నాయకులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేసిన భాస్కర్ గౌడ్

**రామన్నపేట: డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో గొలుసుల కొమురయ్య కి రూ. 5000/మల్లెపల్లి లో మరణించిన గొల్ల నరసయ్య రూ. 5000/ కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు భాస్కర్ మెడికల్ షాప్ యజమాని కొండూరు భాస్కర్ గౌడ్ పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసుల వెంకన్న, పల్లెర్ల సుధాకర్, బండి నరసింహా , గొలుసుల నరసింహ ,గొలుసుల దుర్గ, సుధాకర్, నాగరాజు ,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## బస్సులో పోయిన టెన్త్ క్లాస్ సర్టిఫికెట్



**తుర్కపల్లి డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని ఆకుల భాస్కర్ తండ్రి నరసింహం తను బస్సులో ప్రయాణిస్తుండగా బ్యాగులో పెట్టిన విలువైన పత్రాలు అలాగే తన టెన్త్ క్లాస్ సర్టిఫికెట్ పోయాయి అని ఆకుల భాస్కర్ తెలిపారు .ఎవరికైనా దొరికితే ఈ నెంబర్ కి కాల్ 9010813786 చేయగలరు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన తహసిల్దార్

**రామన్నపేట: డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం తహసిల్దార్ సి లాల్ బహుదూర్ ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు.



ఈ సందర్భంగా అధికారులు సర్వే చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నివాసాల వద్ద ఉండి సర్వేకు వచ్చే సర్వేయర్లకు పూర్తి సమాచారం అందజేసి వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎం రాజేశ్వర్ ,బిల్ కలెక్టర్ భీంపాక ప్రవీణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నీర్నేములలో గొర్రెలకు టీకాలు పంపిణీ

**రామన్నపేట, డిసెంబర్ 20(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని నీర్నెముల గ్రామంలో గొర్రెలకు,మేకలకు ఈ సీజనులో వచ్చే పుర్రు వ్యాధులను నివారించడానికి పుర్రు టీకాలను యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల క్రాంతి కుమార్,కార్యదర్శి చల్ల పద్మ



ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ టీకాలను ప్రతి ఒక్క గొర్రెల పెంపకదారులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆవుల శ్రీధర్ వెటర్నరీ, అసిస్టెంట్ కప్పల భాను చందర్,ఆవుల భగవంతం,చల్ల యాదయ్య,బాయిని సత్తయ్య,ఆవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## భూభారతి చట్టాన్ని తీసుకురావటం హర్షనీయం - డాక్టర్ కంకల ఎలేందర్

### తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రసంగించిన డాక్టర్ కంకల ఎలేందర్

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :**
తెలంగాణ అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద డాక్టర్ కంకల ఎలేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్ ఓ ఆర్ 2024 భూభారతి చట్టాన్ని తీసుకురావటం హర్షనీయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి




చట్టం లోని లోపాలను సవరిస్తూ రైతులకు తెలంగాణ ప్రజలకు మేలు చేసే విధంగా నూతన చట్టం ఉన్నదని అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఈ చట్టం ఉపయోగపడుతుందని అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరిస్తూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.







# పేద ప్రజల కోసం నిరంతరం పార్టీ పనిచేస్తుంది

### - తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం

**చౌటుప్పల్, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
పేద ప్రజల కోసం నిరంతరం తెలంగాణ జన సమితి పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జిల్లా ప్లీనరీ టీజీఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్లీనరీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు జిల్లా



అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్ అధ్యక్షత వహిం చారు. ఈ ప్లీనరీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలం గాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సభను ఉద్దేశించి మాట్లా డాడు. పేద ప్రజల కోసం. ప్రతినిత్యం ప్రజల్లో పార్టీ ఉంటుందని ప్రొఫెసర్ కోదండరమన్నారు యాదాద్రిభువనగిరి జిల్లా సమస్యలపై మా పార్టీ ఆధ్వర్యంలో .ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి పార్టీ కృషి చేస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో జరిగిన సంఘటన గురించి. మాట్లాడుతూ తప్పు చేసిన వ్యక్తులే. అసెంబ్లీని అడ్డుకోవడం చట్ట విరుద్ధమని. ఆయన పేర్కొన్నాడు.

ఒక వ్యక్తి కోసం పార్టీ నడిస్తే అది రాజరికం అవుతుందని. ప్రజాస్వామ్యంలో. ప్రజల పైన భారంగా మారుతుందని. ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీలు నడవాలని. ఆయన సూచించారు. కేటీఆర్ ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశాడని. చట్టం ప్రకారమే జనం యొక్క సొమ్మును వినియోగించాలి చట్టం చేయకుండా డబ్బులు తీయడం చట్టానికి విరుద్ధం అందుకు .చట్టం తన పని చేస్తుందని. చట్టానికి ఎవరు అతిథులు కారని. ఆయన ప్రసంగించారు. అంతకుముందు పార్టీ ప్లీనరీని ప్రారంభించడానికి వచ్చిన తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ జెండా ఆవిష్కరణ చేశాడు. అనంతరం సభ ప్రారంభించి. అమరవీరులకు నివాళులర్పించారు .ప్రొఫెసర్ కోదండరాం .ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను చైతన్య పరిచారు ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి అహర్నిశలు తెలంగాణ జన సమితి పాటుపడు తుందని పార్టీ ప్రజలకు అందుబాటులో ఉంటుందని పార్టీ యొక్క క్రమశిక్షణ .దశ నిర్దేశం చేశారు. పార్టీ పటిష్టకు. జిల్లా కార్యవర్గం ప్రజల సమస్యలపై. అనునిత్యం జనాల్లో ఉండి. జనం సమస్యను పరిష్కరించాలని. జిల్లా పార్టీకి సూచించారు పార్టీ అభివృద్ధిపై పార్టీ 12 తీర్మానాలను ఆమోదించింది. రానున్న రోజుల్లో పార్టీ 12 తీర్మానాలను ప్రజలకు అందుబాటులో. తీసుకురావడానికి కృషి చేస్తారని ప్రొఫెసర్ కోదండరాం పార్టీకి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు మరొకసారి జిల్లా అధ్యక్షునిగా దేశపాక శ్రీనివాసన్



అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నా ప్రధాన కార్యదర్శిగా. గంగాసాని శ్రీనివాస్ రెడ్డి. ఉపాధ్యక్షునిగా డాక్టర్ నకరకంటి అశోక్. సహాయ కార్యదర్శిలుగా. ఆంజనేయ చారి. 2 మందాల బాలకృష్ణారెడ్డి .నూతనంగా ఎన్నికయ్యారు అని టీజేఎస్ పార్టీ ప్రకటించిన అనంతరం పార్టీ ప్లీనరీ యొక్క అంశాలను ఆమోదం తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి. టీజేఎస్ నల్లగొండ జిల్లాఅధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి. ఉపాధ్యక్షులు మల్ల యాదయ్య . మండల పార్టీ నాయకులు బలిక నరసింహా. జమ్మి గిరిబాబు కొత్తపెల్లి గోవర్ధన్ గడ్డం యాదగిరి అశోక చారి దయానందం భోజన కళాకారుడు కూన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన సన్నిధి

**చౌటుప్పల్ డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో శుక్రవారం 30వ రోజు శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కార్యక్రమం నిర్వహించిన మాలిగె శ్రీను గురుస్వామి సన్నిధానం గురుస్వాములు జంగం గౌడ్ రాజేష్ గౌడ్ సుధాకర్ రెడ్డి గురు స్వాములు మరియు డాక్టర్ వీరాన్న విజయలక్ష్మి దంపతులు కుమారుడు తనిష్క్ పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాదం నిర్వహించారు. వారికి వారి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు ఆయిారు ఆరోగ్యాలు ప్రసాదించాలి కోరుతూ అయ్యప్ప స్వామినీ మనసారా కోరుకుంటున్నాం.

ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తొర్పునురి నరసింహ గౌడ్ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్



చెవగొని మహేష్ గౌడ్ సొవ్వాజు మల్లేష్ చారి కళ్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ చెరకు రాము గౌడ్ మారగొని గణేష్ గౌడ్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ మలిగె రవి పోల్దదాస్ రాజు ఉష్కగుల శ్రీశైలం గౌడ్ దేశగొని రాజు మేకల అనిల్ మెండే మల్లేష్ సన్నిధానం



స్వాములు మీసాల శ్రీకాంత్ చెరకు రాకేష్ గౌడ్ మార్గం శేఖర్ మోహన్ కృష్ణ మాదగోని స్వామి కట్టా యాదగిరి ఆందోజు సన్నిద్ చారి బాలగొని శ్రీకాంత్ శ్రవణ్ బోసు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

**భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఫిలాయిపల్లి ధర్మారెడ్డి కాల్వకు రూ. 225 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు భూదాన్ పోచంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శుక్రవారం పాలాభిషేకం చేశారు . స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలిచిన సంవత్సరంలోనే నిధులు మంజూరు చేయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ,కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకుడు సామ మధుసూదన్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్ది అంజిరెడ్డి, నాయకులు కాసుల అంజయ్య , తోట శ్రీనివాస్ , కొట్టం కరుణాకర్ రెడ్డి , గోర%శీ%టి శ్రీనివాస్ రెడ్డి , రమేష్ , నోముల బస్వా రెడ్డి , బాబు , చింతల శ్రీశైలం, మెరుగు శశికళ, ఎరవ నీలమ్మ , పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు .




## సిపిఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం...

### కామ్రేడ్ రెబ్బస్ రాములు సిపిఐ నాయకులు

**రామన్నపేట డిసెంబర్ 20 (వార్తా వేదిక సూర్య):**
విద్యార్థి యువజన సంఘాలు ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ నిత్యం విద్యార్థుల సమస్యలపై పోరాటం వారి పరిష్కార కోసం సాగిస్తున్న పోరాటంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం అసెంబ్లీలో రద్దు చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వానికి తమ సమస్యలను విన్నపించడానికి యువజన విద్యార్థి సంఘాలు పిలుపునిస్తే విద్యార్థి యువజన సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం కాక పార్టీ నాయకులను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే విధానం విడ్డూరంగా ఉందని రాములు ఒక ప్రకటనలో అన్నాడు
కమ్యూనిస్టులు విద్యార్థులు యువకులు తలుచ ుకుంటే ప్రభుత్వాలు అధికారంలో కొనసాగడం కష్టంగా ఉంటుందని రాములు




రామోజీ నరసింహా చారి వీరమల్ల ముత్తయ్య కోనూరు లక్ష్మణ్ ఏనుతల రమేష్ హెచ్చరించారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభంకు ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి(వార్త వేదిక సూర్య):**
పట్టణ కేంద్రంలో శ్రీ పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో జనవరి 4,5,6వ తేదీలలో నిర్వహించనున్న స్వర్ణోత్సవాలకు హాజరు కావాలని పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మార్కండేశ్వర స్వామి దేవాలయ మాజీ ప్రధాన కార్యదర్శి భోగ స్వామి,భజన మండలి అధ్యక్షులు



కోరుతూ సర్వోత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం హైదరాబాదు ఎమ్మెల్యే నివాసంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని భక్తిభావం కలిగిస్తున్నందుకు అదృష్టవంతులమని అన్నారు. కాంగ్రెస్ చక్రాల నరసింహ,ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, మాజీ అధ్యక్షులు గుండు వెంకటేశం, ఉపాధ్యక్షులు భారత వెంకటేశం, కోశాధికారి కొంగరి పండరీనాథ్, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, ప్రతినిధులు దేవరకొండ అశోక్, రుద్ర భాస్కర్, ఎలగందుల రవీందర్,పొట్టబత్తిని లక్ష్మయ్య, సీత పాండు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## డీఎస్సీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు బుక్స్ అందజేస్తా

**-బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ నాయక్**

**దేవరకొండ డిసెంబర్ 20 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని దేవరకొండ పట్టణంకి "శ" మాజీ కేంద్ర మంత్రి వర్యులు శ్రీ శ్రీ సూదిని జైపాల్ గ్రంథాలయలో డీఎస్సీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు కావాల్సిన బుక్కు్లు బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అందించినారు ఈ కార్యక్రమములో నిరుద్యోగులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్త్య దేవేందర్ నాయక్

**దేవరకొండ డిసెంబర్ 20 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణం కన్యాక పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఈరోజు జరిగిన గౌరు శ్రీనివాసులు ధనలక్ష్మి ల కూతురు "అనుషా చానక్యా"ల వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవందర్ నాయక్ ఈ సందర్భంలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, దేవరకొండ యంపీపి జాని యాదవ్,



మాజీ మార్కేట్ కమిటి చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, తిమ్మాపురం %ూాూజూా% చైర్మన్ కొంర్ద శ్రీశైలం యాదవ్, బస్వారెడ్డి, శ్రీను, గడ్డం వెంకటయ్య, కొప్పుల సురేందర్ రెడ్డి, ఎరుకల అశోక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ డిసెంబర్ 20 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
శంషాబాద్ KLCC కన్వేషన్‌లో శుక్రవారం రోజున జరిగిన దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మాజీ ఎంపీపి రేఖా శ్రీధర్ రెడ్డి గార్ల కుమార్తె "సంజనా రెడ్డి, రామ్ నితిన్ రెడ్డి"



ల నిశ్చితార్థ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ. ఏనుముల రేవంత్ రెడ్డి గారితో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంలో ఆయనతో పాటు నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కస్తూరిబా గాంధీ బాలికల సమగ్ర శిక్ష ఉద్యోగుల విరమింప చేయాలి

**- ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**దేవరకొండ డిసెంబర్ 20 న్యూస్ (వార్తా వేదిక సూర్య ):**
దేవరకొండ నియోజకవర్గం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికల సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె విరమింపజేసి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ




దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ , రామావత్ రాజేష్, రామావత్ చరణ్, మాధవి,శారద, వినోద, పాఠశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కేసులు పెట్టినా బిఆరెస్ ప్రజల పక్షాన పోరాడడంలో వెనక్కి తగ్గదు.

**కేసులను చట్టపరంగా ఎదుర్కొనేందుకు బిఆరెస్ ఎప్పడు సిద్ధమే**

**ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం**

**సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 20(వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా బిఆరెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..గత రెండు నెలల నుంచి కేటీర్ ను ప్రతి నిత్యం టార్గెట్ చేస్తూ అరెస్ట్ చేస్తామని, జైల్లో పెడతామణి బెదిరిస్తున్నారు. ఏడాది కాలంలో ప్రశ్నించే ప్రతి నేతపై కేసులు పెట్టి జైల్లో వేస్తున్నరు అన్నారు. కేటీఆర్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాన్ని ముందుకు నడిపించారు. అంతర్జాతీయ సంస్థ ను రాష్ట్రానికి తీసుకొచ్చి నిర్వహిస్తే అక్రమాలు జరిగాయాంటూ కేసు పెట్టారు. అన్ని అంశాల్లో ప్రజల తరుపున కేటీఆర్ ప్రశ్నించడాన్ని ప్రభుత్వం సహించలేక పోతుంది. అందుకే పస లేని కేసు పెట్టింది అన్నారు. సాంకేతికంగా కేసులు మీరు పెట్టొచ్చు... కానీ విజ్ఞులైన ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఇది అవినీతి కేసు ఎలా అవుతది...? దీనిపై అసెంబ్లీ లో చర్చకు ప్రభుత్వం ఎందుకు బయపడుతుంది. ప్రభుత్వం నుంచి నేరుగా ఆ సంస్థకు డబ్బులు చెల్లెస్తే అవినీతి ఎలా అవుతుంది అన్నారు. ఈ ఫార్ములా రేస్ ఎందుకు వచ్చిందో ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన నగరాల్లో హైదరాబాద్ ఒకటీ కావలన్నదే కేటీఆర్ లక్ష్యం. ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా నిర్వహించడం ద్వారా పర్యావరణ హితం కూడా. కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఈ-ఫార్ములా రేస్ రాష్ట్రానికి వచ్చింది. రూ. 54 కోట్లతో



దీన్ని చేపట్టారు.

ఈ-ఫార్ములాకు కేంద్ర మంత్రులతో పాటు ఎందరో ప్రముఖులు హాజరయ్యారు.

కానీ దీనిపై రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం చేస్తుంది అన్నారు. అవినీతి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇందులో ప్రొసీజర్ లాప్స్ తప్పా ఒక్క పైసా అవినీతి జరగలేదు. డబ్బులు అన్ని సదరు కంపెనీకి ముట్టాక అవినీతికి ఆస్కారం ఎక్కడిది...దీనిపై ప్రభుత్వం నోరు మెదపడం లేదు. మంత్రిగా కేటీఆర్ పాలసీ డిసిషన్ మాత్రమే తీసుకుంటారు. కానీ ఉద్దేశ పూర్వకంగా అవినీతిని ఆపాదిస్తున్నారు. పైగా ఈ రేస్ ను రేవంత్ రెడ్డి సర్కార్ రద్దు చేశారు.

ఇది కూడా తెలివితక్కువ తనమే. కేటీఆర్ ను జైల్లో పెట్టాలన్న కక్ష్య పూరిత చర్యలు తప్పా ఇందులో మరోటి లేదు. ఇక్కడ జరిగిందేమీ లేదు... నిర్వహించింది ప్రభుత్వం... డబ్బులు నేరుగా కంపెనీకి వెళ్లాయి. అయినా కేటీఆర్ పై కేసు పెట్టడం ఏంటీ? కాంగ్రెస్ ప్రభుత్వానికి వీటి ప్రాధాన్యత తెల్వదు. దేశ ప్రతిష్ట పెంచడానికి ఇలాంటి ఈ ఫార్ములా దోహదం చేస్తాయి. అసెంబ్లీలో చర్చకు పట్టుపడితే ప్రభుత్వం పారిపోతుంది. కేటీఆర్‌నే జైల్లో పెడితే ఇతరులు బయపడుతారని ప్రభుత్వం భావిస్తుంది.

కేటీఆర్ పై కేసుతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు అమలు చేయలేక అక్రమ కేసులతో ప్రజల దృష్టిని మళ్లీస్తున్నారు.

ఎన్ని కేసులు పెట్టినా బిఆరెస్ ప్రజల పక్షాన పోరాడడంలో వెనక్కి తగ్గదు. కేసులను చట్టపరంగా ఎదు ర్కొనేందుకు బిఆరెస్ ఎప్పడు సిద్ధమే. ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని వారు అన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలతో సోలార్ పవర్ బ్యాటరీలు ఏర్పాటు : మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):**
రాష్ట్రంలోనే మొదటి సారిగా పైలెట్ పద్ధతిన గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్దేశించి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సోలార్ బ్యాటరీలతో రినివబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేసేందుకు నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటి పాముల గ్రామానికి చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలతో సోలార్ పవర్ బ్యాటరీలు ఏర్పాటు చేయిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటిపాములకు చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఇందిరా మహిళ స్వశక్తి కింద ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల విలువ చేసే సోలార్ బ్యాటరీల ఏర్పాటు కు 50 మందికి, 50 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని, దీనికోసం ప్రత్యేకించి మహిళలు పనిచేయాల్సిన అవసరం లేదని, వారి పని వారు చేసుకుంటూనే నెలకు అదనంగా ఆదాయం పొందవచ్చు. అని అన్నారు.

భూమి లేని నిరుపేదలు కుటుంబాలకు తోడుగా ఉండేందుకు నెలకు 3 నుండి 4 వేల రూపాయల ఆదాయం వచ్చే విధంగా స్వబ్యాగ్స్ ల్యాబ్ సహకారంతో సోలార్ బ్యాటరీ ఎనర్జీ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమాన్నీ నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా కుటుంబాలకు చేదోడు, వాదోడుగా మహిళలు నిలుస్తారని, అంతేకాక ఆర్థికంగా బలపడతారని తెలిపారు.

మహిళలు ఈ సోలార్ బ్యాటరీల ఏర్పాటు వల్ల ఎలాంటి అదనపు పని చేయాల్సిన అవసరం లేదని, వారి పని వారు చూసుకుంటూనే ఈ బ్యాటరీ ద్వారా ఆదాయం పొంద పొందవచ్చు అని తెలిపారు. స్వభాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాళీ బ్యాటరీలను ఇంటిదగ్గర ఉంచి వెళ్ళడం జరుగుతుందని ,బ్యాటరీఛార్జింగ్ తో నిండిన తర్వాత వారే వచ్చి తీసుకువెళ్తారని, ఒక యూనిట్ పవర్ ను 16 రూపాయలకు స్వబ్యాగ్స్ ల్యాబ్ కంపనినే తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పైలెట్ పద్ధతిన ప్రారంభిస్తున్న ఈ ప్రాజక్టు విజయవంతం అయితే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల మహిళలు ముందుకు వచ్చి ఇలాంటివి ఏర్పాటు చేసుకుని అదనపు ఆదాయం పొందడం ద్వారా కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలబడవచ్చని అన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభిస్తే ప్రాజెక్టును సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టులో సహకరించేందుకుగాను జిల్లా యంత్రాంగం తరఫున జిల్లా




భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణలో ఏ జిల్లాలో జరగని విధంగా ఈ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందని , ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఐటిపాములలో 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ ఎనర్జీ బ్యాటరీలను ఏర్పాటు చేసుకునేందుకు 50 లక్షల రూపాయల చెక్కులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ బ్యాటరీలను మహిళలు జాగ్రత్తగా చూసుకుంటే సరిపోతుందని, ఒక బ్యాటరీ కి 2000 లైఫ్ సైకిల్స్ ఉంటాయని, ఒకసారి బ్యాటరీ నిండితే 2000 సార్లు చార్జింగ్ చేసుకోవచ్చని, అందుకు సరిపడా పరికరాలను స్వబ్యాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సరఫరా చేస్తారని తెలిపారు. బ్యాటరీ చార్జ్ అయిన తర్వాత కంపెనీ ప్రతినిధులు తీసుకువెళ్లి మల్లి చార్జింగ్ స్టేషన్ నుండి ఇంటి దగ్గరకు వచ్చి ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని ద్వారా నెలకు 3 నుండి 4000 రూపాయలు ఆదాయాన్ని మహిళలు పొందవచ్చు అని, ఈ పరిశ్రమల శాఖ మేనేజర్ ను, వ్యవసాయ శాఖ జేడిని నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. స్వబ్యాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సుధాకర్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు నూతన విషయాలలో గ్రామీణ ప్రాంత రైతులు, మహిళలకు కొత్త విషయాలలో సేవలందించే విషయంపై 2021లో స్వ బ్యాగ్స్ ల్యాబ్ స్టార్ట్ అప్ కంపెనీని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో మహిళలకు సాధికారత కల్పించే విధంగా సోలార్ బ్యాటరీ రినివబుల్ ఎనర్జీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు .

సత్య సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల సత్యనారాయణ మాట్లాడుతూ సోలార్ ఎనర్జీకి చాలా భవిష్యత్తు ఉందని ,2016లో సోలార్ ఎనర్జీ పై అంతా అవగాహన ఉండేది కాదని, ఇప్పుడు ప్రతి జిల్లాలో 50 వరకు సోలార్ ఎనర్జీ యూనిట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ దేశ ప్రజలను క్షమాపణ కోరాలి

**అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి**

**మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి**

**సామాజిక ప్రజా సంఘాల నేతల డిమాండ్**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 20(వార్తా వేదిక సూర్య):**
రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై తక్షణమే ఆయనను బర్తరఫ్ చేయాలని అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని, సామాజిక ప్రజాసంఘాల జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున లు డిమాండ్ చేశారు. శుక్రవారం నల్గొండలోని శుభాష్ విగ్రహం వద్ద అమితాషా దిష్టి బొమ్మ దహనం చేశారు. అమిత్ షా ఖబడ్దార్ అంబేద్కర్ జిందాబాద్ రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు, భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు.

ఈ అవమానకరమైన వ్యాఖ్య లకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు. తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు.
భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు



అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు

ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని, అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి బండ శ్రీశైలం, నాయకులు పాలడుగు ప్రభావతి, హశమ్, గంజి మురళి, కృష్ణారెడ్డి,ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య,పూట్కూరి నారాయణ రెడ్డి,పోలె సత్యనారాయణ, పూట్కూరి మధుసూదనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, డిసెంబర్ 20(వార్తా వేదిక సూర్య):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేపట్టనున్న కొత్త ఆసుపత్రి బ్లాక్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె ప్రభుత్వ ప్రధానాస్పత్రిని సందర్శించి నూతన బ్లాక్‌ల నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు.కాగా ఇటీవలే ప్రభుత్వ మెడికల్ కళాశాల నూతన భవనంలోకి మారగా, గతంలో నిర్వహించిన ఓపి బ్లాక్‌ను పూర్తిగా తీసివేసి ఈ రెండింటి స్థానంలో నూతన ఆసుపత్రి భవనం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలను ఇదివరకు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తక్షణమే మెడికల్ కళాశాల సామాగ్రిని అంతటిని నూతన భవనానికి తరలించడం, మెడికల్ కళాశాల స్థానంలో నూతన బ్లాక్ ను నిర్మించేందుకు గోడను నిర్మించి పేషంట్లకు ఇబ్బంది కలగకుండా పనులు ప్రారంభించాలని ఆమె చెప్పారు.

అలాగే నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.నూతన పనులు త్వరగా ప్రారంభించినట్లయితే నూతన ఆసుపత్రి భవనం సైతం ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి. సూపరింటిండెంట్ అరుణకుమారి, టి ఎస్ ఎం ఐ డి సి ఈ ఈ జైపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు



## నేనావత్ దేవా మృతి చాల బాధాకరం

### వారి కుటుంబ సబ్యులను పరామర్శించిన రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ డిసెంబర్ 20 న్యూస్ (వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం లోని దేవరకొండ మండలం కొండభీమనపల్లి గిరిజన నగర్ తండా గ్రామానికి చెందిన నేనావత్ దేవా మృతి చెందిన వార్త తెలుసుకున్న వారి మృతి బాధాకరమని నల్లగొండ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ ఆయన అన్నారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవ ఆత్మకు ఆకాంక్షించారు . అనంతరం వారి కుటుంబ సబ్యులకు పరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చారు వారి వెంట. మాజీ ఎంపీటీసీ కడారి సైదులు యాదవ్ గుండాల వెంకట్ యాదవ్, పగిళ్ల చంద్రయ్య, నేనావత్ నాగార్జున, మాండన్ కిషన్ సింగ్ బాలు తులసి రామ్ కడారి మల్లేష్ యాదవ్, భీనమోని శివ యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## జనవరి 25 నుండి 28 వరకు జరిగే సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 20(వార్తా వేదిక సూర్య): జనవరి 25నుండి28వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం తెలంగాణ 4వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి తెలియజేశారు. సిపిఎం కనగల్ మండల సమావేశం వేముల నాగయ్య భవన్ లో నెలగొండరాశి లింగయ్య అధ్యక్షతణ జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు



ప్రభావతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. యువత నిరుద్యోగ కొలువులు రాక అనేక సమస్యలతో సతమవుతున్నాయని అన్నారు. వృత్తి దారులు పనులు దొరకని పరిస్థితి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందని స్థితి ఉందన్నారు. ప్రజా వ్యతిరేకంగా ఉందని బిఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తెస్తే 6 గ్యారంటీలు అని అమలుకు నోచుకోవడం లేదన్నారు. పేదలు ఇండ్లు ఇండ్ల స్థలము లేక ఎదురు చూస్తున్నారని అన్నారు. మహాసభాల జయప్రదానికి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేయాలిని పిలుపిచ్చారు. ఈ మండల కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి కానుగు లింగస్వామి. మండల కమిటీ సభ్యులు ఎండీ అక్రమ్ సుల్తానా బోగారి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి నష్టపోతున్న బాధితులకు న్యాయం చేయాలి

### భూ నిర్వాసితుల కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి

చౌటుప్పల్ డిసెంబరు 20 (వార్తావేదిక సూర్య): త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం చౌటుప్పల్,బోనగిరి, వలిగొండ,గజ్వేల్ భూ నిర్వాసితులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్, తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వ





ర్యంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి వర్యులు నితిన్ గడ్కారీ కలిసి తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎమ్మెల్యేలు,ఎంపీలు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్నీ మార్చాలని చేసిన వినతి పత్రాలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా కేంద్ర మంత్రి గడ్కారీ వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నార్త్ సైడ్ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని 28 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్ల కు మార్చాలని వారికి తెలిపారు. త్రిపుల్ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము దక్షిణ భాగాన ఓ ఆర్ ఆర్ నుండి 40 కిలోమీటర్ల కి మార్చారని, నార్త్ సైడ్ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ నీ 28 కిలోమీటర్లకి చేయడం వలన చౌటుప్పల, బోనగిరి,గజ్వేల్ మున్సిపాలిటీ ప్రాంతాలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నాయని, హెచ్ఎండిఏ ప్లాట్లు, విలువైన భూములు,గృహాలు కోల్పోతున్నామని, త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ నీ సౌత్ సైడ్ లాగా ఓ ఆర్ ఆర్ నుండి 40 కిలోమీటర్ల కి మార్చి మాకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అనంతరం మంత్రి స్పందిస్తూ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ పైన పునరాలోచన చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి మరియు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మరుపాక లింగం గౌడ్, దబ్బేటి రాములు గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, బోరం ప్రకాష్ రెడ్డి, కొడారి నర్సింగరావు, మోదుగు అనిల్ రెడ్డి గారులు పాల్గొన్నారు.

# ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ డిసెంబర్ 20 న్యూస్ (వార్తా వేదిక సూర్య): బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచడానికి, తెలంగాణను ప్రపంచ పటంలో పెట్టడానికి ఫార్ములా–ఈ రేస్ నిర్వహించడం జరిగింది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేక, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించేందుకే కేటీఆర్ గారిపైన చిల్లర కేసులు పెట్టడం జరిగింది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పరువు తీసేలా ఫార్ములా–ఈ వాళ్లతోనే కేసులు వేయించుకున్నావ్.
రేస్ జరుపుతామని అగ్రిమెంట్ చేసుకొని మధ్యలో రద్దు చేసినందుకు, వాళ్లు రేవంత్ ప్రభుత్వం మీద కేసు పెట్టారు అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీలాంటి చిల్లర గాళ్ల కేసులకు భయపడే వాడు ఎవడూ బిఆర్ఎస్ పార్టీలో లేడు అని ఆయన అన్నారు.ఫార్ములా - ఈ రేస్ తో తెలంగాణ, హైదరాబాద్ కు ఏం 700కోట్లు లాభం వచ్చింది అని తెలిపారు.ఫార్ములా ఈ–కార్ రేసింగ్తో ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్ ఇమేజ్ను పెంచిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు అని ఆయన అన్నారు.ఏదో ఒక విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపులకు దిగుతున్న రేవంత్ సర్కార్ అని ఆయన అన్నారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా.. ఇలాంటి ఉడత ఊపులకు బెదిరేది లేదు అని ఆయన అన్నారు.ప్రజా కోర్టులో రేవంత్ సర్కారుకి తగిన శాస్తి జరగడం ఖాయం అని తెలిపారు.ఫార్ములా ఈ – కార్ రేసింగ్ తో ప్రపంచ వ్యాప్తంగా రాష్ట్రం, హైదరాబాద్ ఇమేజ్ ను పెంచిన కేటీఆర్ గారిపై అక్రమ కేసులు పెట్టిన రేవంత్ సర్కార్ అని అన్నారు.రేవంత్ సర్కార్ అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలు సృష్టించినా అంతిమంగా గెలిచేది న్యాయమే అని ఆయన అన్నారు.లగచర్ల ఘటనలో రేవంత్ సర్కార్ పెట్టిన అక్రమ కేసులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా గిరిజన రైతులందరికీ న్యాయం జరిగింది అని ఆయన అన్నారు.రేవంత్ పాలన వైఫల్యం.. రాష్ట్రంలో దినదిన గండంగా మారిన గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి అని ఆయన అన్నారు.గద్దెనెక్కి ఏడాది గడిచినా చోద్యం చూస్తూ విద్యాశాఖకు మంత్రిని పెట్టకుండా పేద పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నది కాంగ్రెస్ సర్కార్ అని ఆయన అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన 7గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.కన్నుమిన్నూ కాననితనం.. ఏడాదిగా పాలన చేతగాక రాష్ట్రాన్ని పెంట పెంట చేసింది చాలక.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న కేటీఆర్ గారి మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టింది. ఏదో కేసులో ఇరికించి జైల్లో పెట్టాలని గత ఏడాది కాలంగా మూర?ంగా కుట్రలు చేస్తూనే ఉన్నది అని గుర్తు చేశారు.అధికారంలోకి రాగానే ఫోన్ ట్యాపింగ్ అన్నారు. తర్వాత జన్వాడ ఫాంహౌస్ అన్నారు. ఇంకోసారి డ్రగ్స్ కేసు అన్నారు. తొత్తు మీడియాతో ఏదో జరిగిపోయినట్టు ప్రచారాలు చేయించారు. అయినా ఎక్కడా ఏం దొరక్క జుట్టు పీక్కున్నారు. ఆఖరికి మహిళా మంత్రిని ఎదుట పెట్టి సభ్యసమాజం తలదించుకునేలా రోత మాటలు మాట్లాడించారు. నీలాపనిందలు వేశారు. చివరికి లగచర్ల కేసులో ఇరికించాలని చూశారు. అయినా ఏమీ చేయలేక ఇప్పుడు ఈ ఫార్ములా రేస్ కేసు అంటున్నారు అని తెలిపారు.ఫ్యాక్షనిస్టు మనస్తత్వాన్ని నిలువునా నింపుకున్న సర్కారు కేసుల కుట్రకు తెరలేపింది. తానే రద్దు చేసిన ‘ఈ ఫార్ములా’ రేస్ మీద తిరిగి కేసు నమోదు చేసింది. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టింది. పరిపాలన చేతగాక అరెస్టులు, కేసులతో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ ఎంతోకాలం సాగవని లగచర్ల రైతులకు బెయిల్తోనే స్పష్టమవడం లేద అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని రెచ్చగొట్టాలని చూసినా ప్రజాస్వామ్యయుతంగా న్యాయపరమైన మార్గాల్లోనే ముందుకెళ్తం. ప్రభుత్వాన్ని ప్రజల ముందు నిలబెడుతం. రేవంత్ ఎన్నిరకాల అటెన్షన్ డైవర్షన్ పనులు చేసినా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టం. రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటం అని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు TVN రెడ్డి,గాజుల ఆంజనేయులు,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ, పల్లా లోహిత్ రెడ్డి,రమావత్ ఉమెందర్ కుమార్,రమావత్ తులిసిరామ్,ఖాదర్ బాబా,అఫోజ్, తరి గోవర్ధన్,గుండాల వెంకట్,శ్రీను నాయక్,తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 20(వార్తా వేదిక సూర్య): రైతాంగానికి రైతు భరోసా మరియు 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం జిల్లా కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.
శుక్రవారం నలగొండ తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి సూపరిండెంట్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి రైతు భరోసా ఇవ్వడంలో విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి కాలేదని రైతాంగానికి అందరికీ వెంటనే రుణమాఫీ చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పెట్టుబడులకు అవసరమైన డబ్బులు లేక ప్రైవేటు అప్పులు తెచ్చి ఇబ్బందులు





పడుతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. వానకాలం, యాసంగి రెండు పంటలకు ఇవ్వాల్సిన ఎకరాకు 15000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతు భరోసా నేటికీ అందజేయలేదని అన్నారు.

గత ప్రభుత్వం రైతాంగం పట్ల వ్యవహరించడం వలన వారు ఇంటి బాట పెట్టారని వారి కన్నా మెరుగ్గా రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయి విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం తప్ప రైతాంగానికి ఒరిగింది ఏమి లేదని అన్నారు. ఇలాగే కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే వీరికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరు నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, రైతు సంఘం నల్లగొండ పట్టణ నాయకులు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, కల్లు రామకృష్ణారెడ్డి, పాలాది కార్తీక్, సల్లోజు విష్ణుమూర్తి, చెరుపల్లి శివమ్మ , గంట నరసింహ, గనిపల్లి రాములు, టంగుటూరి మునెమ్మ, కర్నాటి శ్రీరంగం, ఆకుల అంజయ్య, మాణిక్యం, మదార్, భీమనపల్లి అంజమ్మ, గూడూరు సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు

యాదాద్రి భువనగిరి బ్యూరో డిసెంబర్ 20(వార్తా వేదిక సూర్య): భువనగిరి పట్టణ ప్రభుత్వ బీచ్ మెహల్లా ఉన్నత పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖమాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్







ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని విద్యార్థులకు భోజనం వడ్డించి మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి ఏకైక కుమారుడు ప్రతిక్ రెడ్డి మృతితో సర్వస్వాన్ని కోల్పోయి ఏకాకిగా అనేక రకాల మానసిక క్షోభ అనుభవించి రాష్ట్ర ప్రజలందరూ కూడా తన కుటుంబమే అని భావించి ప్రతి ఒక్క విద్యార్థిలో పేద ప్రజలలో తన కుమారున్ని చూసుకుంటూ తన కుమారుని పేరు మీద అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముఖ్యంగా విద్యార్థులకు విద్యాపరమైన అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సొంతంగా కళాశాలల భవనాలను పాఠశాలలకు ఆర్థిక సహాయాలు ఉన్నత విద్య అభ్యసించే పేద విద్యార్థులకు ముఖ్యంగా డాక్టర్ ఇంజనీరింగ్ లాంటి ప్రొఫెషనల్ విద్యను అభ్యసించే పేద మధ్యతరగతి విద్యార్థులను వేల మందిని ఆదుకున్న చరిత్ర వారి సొంతమని వారు ముందు ముందు ఇలాగే అనేక రకాల సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా ఆకాక్షించారు.

ప్రతీక్ రెడ్డి మనందరి నుండి దూరం అవ్వడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ పచ్చళ్ల హేమలత జగన్మోహన్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ జువ్వాడి శ్రీధర్ డాకురి ప్రకాష్ గ్యాస్ చిన్న చుక్క స్వామి కాల్య నాగరాజు కాల్య స్వాతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ బర్రె నరేందర్ కసార బోయిన సాయి డొంకన భాస్కర్ సిరికొండ శివకుమార్ ఉడుత కార్తీక్ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మేడి భాస్కర్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

### వేద వ్యాసుడు జన్మించిన అఖండ భారతదేశం మనది

చౌటుప్పల్ డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం అన్న ప్రసాద వితరణనను బంధం శ్రీనివాసరెడ్డి – అనసూయ మధుసూదన్ రెడ్డి – జ్యోతి వారి కుమారులు ఆశ్రిత్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు.







అన్నప్రసాద వితరణ దాత మాట్లాడుతూ ఈ భరతఖండం వేద వ్యాసుడు వెలసిన వేద భూమి ఎందరో ఋషులు మునులు తపస్సు చేసిన పుణ్యభూమి ఈ పుణ్యభూమిపై ఎందరో విదేశీ శక్తులు ఆక్రమించుకొని ఈ భారత ఖండాన్ని ఏకతాటిగా పరిపాలించాలని కోరుకున్నారు కానీ ధర్మము న్యాయం నడిచే ఈ భరత ఖండంలో అలాంటి జరగకుండా ఆ భగవంతుడే కాపాడి హిందూ ధర్మాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు ఆ భగవంతుని అనుగ్రహం లేనిదే ఈ భూమిపై హిందూ ధర్మం కొనసాగదు అని తెలిపినారు.

ప్రతి ఒక్కరు హిందూ ధర్మం కోసం దేశ ఐకమత్యం కోసం కలిసికట్టుగా ఐకమత్యంగా ముందుండి హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని కోరుకున్నారు

ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు గురుస్వాములు సుక్క సుదర్శన్ కొలను స్వామిదాస్ చోల్లేటి పాండురంగచారి పాలమాకుల అశోక్ గంట నాగరాజు పాశం కృష్ణ పాశం సాయికుమార్ బైరు వెంకటేశం తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాయ్..అబ్బాయ్.. బాండింగ్

బాబాయ్.. అబ్బాయ్.. అదేనండీ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ బాండింగ్ గురించి అందరికీ తెలిసిందే. చిన్నప్పటి నుంచి చరణ్ ను పవన్ బాగా చూసుకుంటారు! మెగాస్టార్ చిరంజీవి తన మూవీ



షూటింగ్స్ తో బిజీగా ఉండడం వల్ల.. చరణ్ ఎక్కువగా పవన్ దగ్గరే పెరిగారు. ఈ విషయాన్ని మెగా ఫ్యామిలీ మెంబర్స్ చాలా సార్లు చెప్పారు. చరణ్ కూడా బాబాయ్ పై ఉన్న తన ఇష్టాన్ని అనేక సార్లు వివిధ సందర్భాల్లో బహిరంగంగా ప్రదర్శించారు. అయితే ఇప్పుడు బాబాయ్.. అబ్బాయ్ కోసం సందడి చేయనున్నారు. రామ్ చరణ్ అప్ కమింగ్ మూవీ గేమ్ ఛేంజర్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా రానున్నట్లు తెలుస్తోంది. దీంతో మెగా అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్.. జనవరి 10వ తేదీన రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. అమెరికాలోని డల్లాస్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే చరణ్ అక్కడికి బయలుదేరారు. పుష్ప-2తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సుకుమార్ చీఫ్ గెస్ట్ గా హాజరుకానున్నారు. అయితే రీసెంట్ గా లక్నోలో టీజర్ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించిన మేకర్స్.. చెన్నైలో త్వరలో సందడి చేయనున్నారు. జనవరి మొదటి వారంలో తెలుగు స్టేట్స్ లో ఓ ఈవెంట్ ను నిర్వహిస్తామని ఇప్పటికే గేమ్ ఛేంజర్ నిర్మాత దిల్ రాజు తెలిపారు. ఇప్పుడు ఆ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. జనవరి 4వ తేదీన ఆ వేడుక గ్రాండ్ గా జరగనున్నట్లు సమాచారం.

# 'శంబాల' రెగ్యులర్ షూటింగ్

ప్రస్తుతం మేకర్లు అంతా ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు. ఆ నూతన ప్రపంచంలోకి ఆడియెన్స్‌ను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.



కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లేలా 'శంబాల' చిత్రాన్ని తీస్తున్నారు. డిఫరెంట్ సబ్జెక్టులతో ప్రయోగాలు చేస్తున్న ఆది సాయి కుమార్ హీరోగా.. 'ఏ' యాడ్ ఇన్ఫినిటమ్ ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని తెరకెక్కిస్తున్న చిత్రం 'శంబాల'. శంబాల చిత్రంలో ఆది సాయి కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభం అయింది. ఈ చిత్రంలో ఆది సాయికుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటించనున్నారు. సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక కీలక పాత్ర పోషిస్తుండగా.. రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఇండియన్ స్క్రీన్ మీద ఇది వరకెన్నడూ టచ్ చేయని పాయింట్, కథతో ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో ఫిల్మ్ మేకింగ్‌లో శిక్షణ పొందిన యుగంధర్ ముని హాలీవుడ్ స్థాయి నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో శంబాల చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి ఖర్చులకు రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ముఖ్యంగా విజువల్స్, సాంకేతికత అత్యున్నత స్థాయిలో ఉండేలా చూసుకుంటున్నారు.

# "డ్రింకర్ సాయి"లో బాగీ క్యారెక్టర్‌కు ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు - హీరోయిన్ ఐశ్వర్య శర్మ



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "డ్రింకర్ సాయి" సినిమా హైలైట్స్ హీరోయిన్ ఐశ్వర్య శర్మ తెలిపారు."డ్రింకర్ సాయి" సినిమాలో నా క్యారెక్టర్ పేరు బాగీ. ఈ కథ విన్నప్పుడు నాది చాలా బలమైన క్యారెక్టర్ అనిపించింది. ఈ క్యారెక్టర్ ను జెన్యూన్ గా ప్రెజెంట్ చేయాలని బాధ్యతగా ఫీలయ్యాను. నటిగా నాకు ఛాలెంజింగ్ గా అనిపించింది. ఈ సినిమా కోసం ఆడిషన్స్ ఇచ్చాను. కొన్ని సీన్స్ ఇస్తే చేసి చూపించాను. అందులో పర్ ఫార్మెన్స్ నచ్చి ప్రాజెక్ట్ లోకి తీసుకున్నారు. బాగీ క్యారెక్టర్ కు మీరు బాగా కనెక్ట్ అవుతారు. మా నాన్న స్టేజ్ యాక్టర్. నాపైనా ఆ ప్రభావం తెలియకుండానే పడింది. చిన్నప్పటి నుంచి ఆర్టిస్టుగానే ఉండాలనుకున్నాను. డ్యాన్సర్, సింగర్ కావాలనేది నా కోరిక. ఈ ఫీల్డ్ లోకి రాకుంటే ఫలానా జాబ్ చేయాలనే ఆప్షన్ కూడా పెట్టుకోలేదు. 12 క్లాస్ పూర్తయిన తర్వాత జమ్మూ నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్సులో జాయిన్ అయ్యాను. యాక్టింగ్ కోర్సు పూర్తయ్యాక ఆడిషన్స్ ఇవ్వడం ప్రారంభించాను. గతంలో షార్ట్ ఫిలింస్, వెబ్ సిరీస్ లలో నటించలేదు. కొన్ని యాడ్స్ లో నటించాను. "డ్రింకర్ సాయి"తో హీరోయిన్ గా మీ ముందుకు వస్తున్నా. తెలుగమ్మాయిని కాకపోవడం వల్ల డైలాగ్స్ చెప్పేప్పుడు ఇబ్బందిగా ఉండేది. నేను ఏ డైలాగ్ చెబుతున్నాను అనేది అర్థమయ్యేది కాదు. ఈ సినిమా చేసేప్పుడు భాష ఒక్కటే నేను ఎదుర్కొన్న సమస్య. అది తప్ప సెట్ లో నటిస్తున్నప్పుడు బాగా ఎంజాయ్ చేశాను.

# డిసెంబర్ 27న 'ఓ తండ్రి తీర్పు'

ఏవికె ఫిలిమ్స్ బ్యానర్ పై లయన్ ఆరిగపూడి విజయ్ కుమార్ సమర్పణలో లయన్ శ్రీరామ్ దత్తి నిర్మాతగా, రాజేంద్ర రాజు కాంచనపల్లి రచన దర్శకత్వ పర్యవేక్షణలో ప్రతాప్ భీమవరపు దర్శకత్వంలో వివ రెడ్డి హీరోగా 'ఓ తండ్రి తీర్పు' సినిమా సెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. సహృదయులు దైవాంశ సంభూతులు డాక్టర్ కెవి రమణ చారి ఆశీస్సులతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

ఈ సినిమా ద్వారా వివ రెడ్డి హీరోగా పరిచయం అవుతున్నారు. ప్రతాప్ భీమవరుపు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు రచన పర్యవేక్షణ రాజేంద్రరాజు కాంచనపల్లి. కుటుంబ విలువలతో ఓ తండ్రి తీర్పు సినిమాను నిర్మించారు. తల్లిదండ్రుల ఆస్తులపై ఉన్న ప్రేమ తల్లిదండ్రులపై లేకపోవటం ఎంతటి మానసిక క్షోభకు గురిచేస్తుందో ఇతివృత్తంగా ఈ సినిమా ఉంటుంది. ఓ తండ్రి తీర్పు పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి అయ్యాయి.



# ఉత్తమ నటిగా సాయిపల్లవి.. నటుడిగా విజయ్ సేతుపతి

తమిళ చిత్ర పరిశ్రమ ప్రత్యేకంగా భావించే చెన్నై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేడుకగా జరిగింది. గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో కోలీవుడ్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సందడి చేశారు. ఇందులోభాగంగా అమరన్ చిత్రానికి ఉత్తమ నటిగా సాయిపల్లవి, 'మహారాజ' చిత్రానికి ఉత్తమ నటుడిగా విజయ్ సేతుపతి అవార్డులు అందుకున్నారు. ఈ విజయంపై సాయిపల్లవి ఆనందం వ్యక్తంచేశారు.




"22వ చెన్నై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నందుకు నాకెంతో సంతోషం, గర్వంగా ఉంది. ఎందుకంటే, ఈ ఏడాది ఎన్నో గొప్ప చిత్రాలు విడుదలయ్యాయి. ఎంతో పోటీ నెలకొంది. అలాంటి సమయంలో ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేయడం ఆనందంగా ఉంది. నా అభిమానులకు ధన్య వాదాలు. వారు చూపించే ప్రేమ నన్నెంతో భావోద్వేగానికి గురి చేస్తుంటుంది. ముకుంద్ కుటుంబసభ్యులు, ఆయన భార్య వల్లే ఇది సాధ్యమైంది.
ఈ కథను ప్రపంచానికి చెప్పడానికి వాళ్లు అంగీకరించడం వల్లనే దీనిని రూపొందించగలిగాం. దేశం కోసం నిరంతరం శ్రమిస్తోన్న ఒక జవాను కథ ఇది. రాజ్‌కుమార్ పెరియాసామి వంటి దర్శకులే ఇలాంటి మరెన్నో కథలు మనకు అందించగలరు" అని సాయిపల్లవి తెలిపారు.
తాను అవార్డు అందుకోవడంపై విజయ్ సేతుపతి ఆనందం వ్యక్తంచేశారు. 'మహారాజ'ను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు.

ఉత్తమ చిత్రం: అమరన్
రెండో ఉత్తమ చిత్రం: లబ్బర్ పందు
ఉత్తమ నటుడు : విజయ్ సేతుపతి (మహారాజ)
ఉత్తమ నటి: సాయిపల్లవి (అమరన్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: సీహెచ్ సాయి (అమరన్)
ఉత్తమ ఎడిటర్: ఫిలోమిన్ రాజ్ (అమరన్)
ఉత్తమ బాలనటుడు: పొన్వెల్ (వాళై)
ఉత్తమ సహాయనటుడు: దినేశ్ (లబ్బర్ పందు)
ఉత్తమ సహాయనటి: దుషారా విజయన్ (వేట్టయన్)
ఉత్తమ రచయిత: నిథిలన్ సామినాథన్ (మహారాజ)
ఉత్తమ సంగీత దర్శకుడు: జీవీ ప్రకాశ్ (అమరన్)
స్పెషల్ జ్యూరీ అవార్డు : మారి సెల్వరాజ్ (వాళై), పా.రంజిత్ (తంగలాన్)



# ఈవిల్డోర్‌గా సోహైల్ ఖాన్

నందమూరి కళ్యాణ్ రామ్ అప్ కమింగ్ యాక్షన్ థ్రిల్లర్ చనందమూరికళ్యాణ్‌రామ్21 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ హై-ఆక్టేన్ మూవీ యాక్షన్, ఎమోషనల్ డెప్త్ బ్లెండ్ తో ఉండబోతోంది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న చనందమూరికళ్యాణ్‌రామ్21 ప్రేక్షకులకు థ్రిల్లింగ్ రైడ్ ఇవ్వబోతోంది. ఈ చిత్రంతో టాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్న సోహైల్ ఖాన్ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. స్టన్నింగ్ పోస్టర్‌లో సొహైల్ ఖాన్ బ్లాండ్ అండ్ బ్లాక్ లో గ్లాసెస్ ధరించి స్టైలిష్ పవర్ ఫుల్ ప్రెజన్స్ తో కనిపించారు. ఈవిల్డోర్ గా అతని పాత్ర హైలైట్‌గా ఉంటుంది. ముఖ్యంగా హీరోతో పేస్ అఫ్ రివర్టింగ్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో జరుగుతుండగా, కళ్యాణ్ రామ్ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. విజయశాంతి కీలక పాత్రలో నటిస్తుండగా, శ్రీకాంత్, సాయి మంజేరకర్, యానిమల్ పృథ్వీరాజ్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.



# అనుపమ, సురేష్‌గోపి జానకి వెర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ

సూపర్ స్టార్ సురేష్ గోపి అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో కాస్మోస్ ఎంటర్‌టైన్మెంట్స్ పై జె. ఫణీంద్ర కుమార్ నిర్మాతగా ప్రవీణ్ నారాయణ దర్శకత్వంలో వస్తున్న యదార్థ సంఘటనల ఆధారంగా వాస్తవిక దృక్పథ కోణంలో తీసిన సినిమా జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (జె. ఎస్. కె). బైజు సందోష్, మాధవ్ సురేష్ గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఇంటెన్స్ కోర్టు డ్రామాగా ఈ చిత్రాన్ని నిర్మించారు. అనుపమ పరమేశ్వరన్ సినిమాలో జానకి పాత్రలో నటిస్తోంది. యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జానకి పై జరిగిన అన్యాయాన్ని కోర్టులో ఎలా ఎదుర్కొంది అన్న అంశాన్ని ఇంటెన్స్ డ్రామాగా నిర్మించారు. ఈ కేసును వాదించే లాయర్ పాత్రలో సూపర్ స్టార్ సురేష్ గోపి నటించారు. ఈ సినిమాని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని మూవీ మేకర్స్ తెలిపారు.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**